
epaper.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
యాదాద్రి భువనగిరి
గురువారం ● 17 ఆగస్టు 2017



● పచ్చందనమే... పచ్చదనమే...



యాదాద్రి పట్టణంలో రహదారి మధ్యన నాటిన పొడవైన మొక్కలు

యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రధాన మార్గం హరిత శోభను సంతరించుకుంటోంది. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై గల రాయిగిరి వద్ద గల స్వామి ఆర్చి నుంచి యాదగిరిగుట్ట పట్టణం వరకు హరిత హారంలో భాగంగా పొడవైన మొక్కలు నాటడంతో పట్టణమంతా పచ్చదనం ఆవరించి ఆహ్లాదంగా కనిపిస్తోంది.

వివరాలు 20 లో...


మలేరియాపై... యుద్ధం



- శాశ్వత నిర్మూలనకు సమగ్ర కార్యాచరణ..
- తగ్గుముఖం పడుతున్న మలేరియా..
- యాదాద్రి జిల్లాలో రెండు కేసులే నమోదు..
- దోమల నివారణపై ప్రత్యేక దృష్టి..
- ఇంటి లోపల కూడా నివారణ మందుల పిచికారి







మలేరియా వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు రూపొందిస్తోంది. కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖ దేశవ్యాప్తంగా 2030 వరకు మలేరియాను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. అయితే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే 2017 వరకే మలేరియాను దేశంలో లేకుండా చేయవచ్చునని కేంద్ర కుటుంబ ఆరోగ్య శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 2017-2022 వరకు ఐదేళ్లలో శాశ్వత నిర్మూలన దిశగా ప్రయత్నాలు ప్రారంభించనుంది. క్షేత్రస్థాయిలో మలేరియా నిర్మూలన చర్యలను వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా మలేరియా వ్యాధి లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా మలేరియా వ్యాప్తికి ప్రధాన కారణమైన దోమల వ్యాప్తిని సమర్థంగా అరికట్టడం ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చని భావించి ఆ దిశగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

సత్ఫలితాలిస్తున్న త్రీ ఆర్స్ విధానం



6లో...

- వెనుకబడిన విద్యార్థుల కోసం కొత్త విధానం
- ప్రత్యేక బోధనతో విద్యాప్రమాణాల పెంపునకు చర్యలు
- మార్గదర్శకాలు విడుదల చేసిన విద్యాశాఖ
- ఉపాధ్యాయులకు శిక్షణ పూర్తి



6లో...

బంధుగణం కోసమే నిమ్స్‌పై నిర్లక్ష్యం

- డంపుల కోసమే నయీం ఎన్‌కౌంటర్
- టీపీసీసీ అధ్యక్షుడిని 2019వరకు కొనసాగించే అధికారం కుంతియాకు లేదు
- ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు



జియో ట్యాగింగ్‌లో భువనగిరి ముందంజ

- 100 శాతం జియో ట్యాగింగ్ పూర్తి చేసింది భువనగిరి, కోదాడ, హుజూర్‌నగర్ మునిసిపాలిటీలే...
- అట్టడుగున నల్లగొండ
- ఉమ్మడి జిల్లాలో 1,04,031 భవనాలు

భువనగిరి టౌన్ : ఆస్తి పన్ను మదింపులో జరిగిన అవకతవకలను సరిచేస్తూ మునిసిపాలిటీలకు ఆదాయం పెంపు లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భవనాలకు జియో ట్యాగింగ్‌లో భువనగిరి మునిసిపాలిటీ ముందజంలో నిలిచింది. ఉమ్మడి జిల్లాలోని ఏడు మునిసిపాలిటీలకు మూడు మునిసిపాలిటీలు మాత్రమే సాధించాయి. 15 ఆగస్టు నాటికి భువనగిరి, కోదాడ, హుజూర్‌నగర్ మునిసిపాలిటీలు భవనాలకు 100 శాతం జియో ట్యాగింగ్ లక్ష్యాన్ని పూర్తి చేశాయి.

సమరమే

- కుంతియా వ్యాఖ్యలపై కోమటిరెడ్డి బ్రదర్స్ కౌంటర్
- క్రమశిక్షణ చర్యలపైనా వెరవని నేతలు
- టీఆర్‌ఎస్, సీఎం కేసీఆర్‌పైనా మాటల తూటాలు
- సోదరుల వ్యూహంపై చర్చోపచర్చలు

'2019 ఎన్నికల వరకు పార్టీ పదవుల్లో ఎలాంటి మార్పులు ఉండబోవు, ఇది అధిష్టానం ఆదేశం, దీనిపై ఎవ రూ అనుచిత వ్యాఖ్యలు చేసినా క్రమ శిక్షణ చర్యలు తప్ప వు' కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి రామచంద్ర కుంతియా బహిరంగంగా ప్రకటించి 24 గంటలు గడవక ముందే ఫైర్ బ్రాండ్లుగా ముద్ర వేసుకున్న కోమటిరెడ్డి బ్రదర్స్ మరోసారి సొంత పార్టీ నేతలపై కౌంటర్ వ్యా ఖ్యలు చేసి సంచలనం సృష్టించారు. సీఎం కేసీఆర్ పగ్గాలు చేపట్టిన ఆదిలో కొంత మెతకగా వ్యవహరించినా గత రెండున్నర ఏళ్లుగా సీఎం కేసీఆర్‌ను బ్రదర్స్ తీవ్ర స్థాయిలో టార్గెట్ చేస్తున్నారు. బీజేపీలో చేరడం ఖాయ మని విస్తృతంగా ప్రచారం జరిగినా అది ఒట్టిదేనని బ్రదర్స్ తేల్చి పారేశారు. ఇంటా బయట నేతలు, పార్టీలపై పదునైన వ్యాఖ్యలు చేస్తూ ఎన్నికలు సమీపి స్తున్న వేళ బ్రదర్స్ ఎటు వైపుగా ప్రయాణిస్తు న్నారు.. ఎవరి చేతులు అందిపు చ్చుకుంటా రో అంతుచిక్కకుండా ఉంది. సీఎం కేసీ ఆర్ నల్లగొండ నుంచే పోటీ చేస్తారని తీవ్ర స్థాయిలో ప్రచారం జరుగుతుండడంతో బ్రదర్స్ రాజకీయం ఎలా ఉంటుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

కుంతియా వ్యాఖ్యలపై బ్రదర్స్ కౌంటర్

2019 ఎన్నికల వరకు ఎవరి పదవులు వారికి ఉంటాయని 24గంటల క్రితమే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి ఆర్‌సి. కుంతియా ప్రకటించారు. పార్టీ పదవుల్లో ఎలాంటి మార్పు ఉండబోదని, తన పదవితో సహా అందరూ 2019ఎన్నికల వరకు ఎవరిస్థానంలో వారు ఉంటారని కుంతియా స్పష్టం చేశారు. ఇది అధిష్టానం ఆదేశమని, దీనిపై ఎవరూ అనుచిత వ్యాఖ్యలు చేసినా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. 2019ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తేవాలని దానికోసం నేతలంతా తమ మధ్య విభేదాలు విడిచి ఐకమత్యంగా పనిచేయాలని అధిష్టానం దూత ఆదేశాలు జారీచేశారు. విభేదాలు వీడమని విస్పష్టంగా ప్రకటించినా కోమటిరెడ్డి బ్రదర్స్ తమ వర్గపోరును వీడేదిలేదని, పీసీసీ పీఠంకోసం తుది కంటూ పోరాటంలో ఉంటామని బుధవారం పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు



మాడ్గులపల్లిలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

స్పష్టం చేస్తున్నాయి. అక్టోబర్‌తో ఉత్తమ్ పదవీ కాలం పూర్తవుతుంది, పీసీసీ పగ్గాలు తామే చేపడతాం, పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని ప్రకటించిన బ్రదర్స్ దిగ్విజయ్‌సింగ్ స్థానంలో కుంతియా రావడంతో కొంత మౌనం పాటించారు. కుంతియా పగ్గాలు చేపట్టి 24గంటలు గడవకముందే కుంతియాను, ఉత్తమ్‌ను టార్గెట్ చేస్తూ బ్రదర్స్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. 'కుంతియా వచ్చి చెప్పినంత మాత్రాన అయ్యేదేమిలేదు, కార్యకర్తలు జనాలకు దగ్గరగా ఉండే నాయకుల నాయకత్వం కోరుకుంటున్నారు. త్వరలోనే రాహుల్‌గాంధీ, సోనియా గాంధీలను కలిసే అవకాశముంది. కార్యకర్తలు ఎవరూ నిరాశ పడొద్దు, త్వరలోనే యువరక్తం ఉన్న నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుంది' అంటూ సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండలో సొంత పార్టీనే టార్గెట్ చేశారు. అన్న నల్లగొండలో మాట్లాడగా, తమ్ముడు ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి భువనగిరిలో మాట్లాడుతూ 'కుంతియా మాటలతో కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్య పడొద్దు, 2019 వరకు ఉత్తమ్ పీసీసీ అధ్యక్షునిగా కొనసాగుతారు అనే అధికారం కుంతియాకు లేదు, అది అధిష్ఠానం చూసుకుంటుంది, హై కమాండ్‌కు ప్రస్తుత నాయకత్వం నచ్చకపోతే ఎన్నికల్లోగా మార్చవచ్చు' అంటూ వ్యాఖ్యానించారు. అనుచిత వ్యాఖ్యలు చేయడం, విభేదాలను సృష్టిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని స్పష్టం గా అధిష్ఠానం ప్రకటించినా బ్రదర్స్ ఈ తరహా వ్యాఖ్యలు చేయ డంపై సర్వత్రా చర్చలు మొదలయ్యాయి.

టీఆర్‌ఎస్‌తోనూ పోరాటమే

టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో బ్రదర్స్ ఆ పార్టీతో మెతక వైఖరిని అవలంభించారు. కేసీఆర్‌ను పొగడటం, ఆయనను కలవడం, మంత్రి హరీష్‌ను పలుసార్లు కలవడం చర్చనీయాంశమైంది. బ్రదర్స్ టీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకోవడం ఖాయమని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా నుంచి తీవ్ర వ్యతిరేకత మంత్రి జగదీష్‌రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలంతా బ్రదర్స్ రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు తీవ్రతరం చేశారు. ఆ క్రమంలోనే ఎంపీ గుత్తాను ఆహ్వానించి కోమటిరెడ్డి బ్రదర్స్‌కు చెక్ పెట్టారు. ఆ తర్వాత నల్లగొండలో హరీష్ సభలోనే రాళ్ల వర్షం కురవడంతో ఇక బ్రదర్స్‌కు గులాబీ పార్టీకి రాంరాం అన్న సంకేతాలు స్పష్టంగా వెళ్లాయి. ఈ నేపథ్యంలోనే బ్రదర్స్ కేసీఆర్‌ను టార్గెట్ చేస్తూ వార్తలో నిలుస్తున్నారు. గత మూడున్నర ఏళ్లుగా భర్తీ చేయలేని ఉద్యోగాలు ఒక్క ఏడాదిలో ఎలా భర్తీ చేస్తారు.. ఈ విషయంలో కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఒక నయీంను చెప్పి వంద నయీంలను సృష్టించాడు. వినాశకాలే విపరీతబుద్ధి అన్నట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారు. నయీం కేసును సీబీఐకి అప్పగించాలి. ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తే భువనగిరి నుంచే ఉద్యమాన్ని ప్రారంభిస్తాం అంటూ ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి భువనగిరిలో వ్యాఖ్యానించి టీఆర్‌ఎస్‌తో పోరాటమే అన్న సంకేతాలు స్పష్టంగా పంపారు. ఇదిలా ఉంటే సీఎం కేసీఆర్ నల్లగొండ నుంచి వచ్చే ఎన్నికల బరిలో నిలుస్తారని నమ్మగర్భంగా ప్రచారం జరుగుతోంది. సీఎం కేసీఆర్ వ్యూహం ఏదైనా నేరుగా ఢీకొట్టేది కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డినే కావడంతో స్థానికంగా పొలిటికల్ హీట్ పెరిగింది. ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డి గత కొద్ది రోజులుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఏ చిన్న పాటి కార్యక్రమాన్ని అయినా ఆయన వదులుకోవడం లేదు. టీఆర్‌ఎస్ ప్రభావంతో తనను వీడిన నేతలందరినీ దరి చేర్చుకునేందుకు ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ రాబోయే ఎన్నికలకు సిద్ధమవుతున్నారు.



భువనగిరిలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

అంతుచిక్కని బ్రదర్స్ వ్యూహం

రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పాలన్న పట్టుదలతో సోదరులు ఉన్నారు. ఈ నేపథ్యంతోనే పీసీసీ పగ్గాలు తమ చేతికే వస్తాయని, యువత అంతా తమ వైపు చూస్తుందని బ్రదర్స్ పలుమార్లు ప్రకటించారు. అక్టోబర్‌లో తాము పగ్గాలు చేపడతామని బహిరంగంగా ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని, పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యమని ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి రాజకీయ వ్యూహంతోనే తాజాగా టీవీ చానల్‌ను సైతం ప్రారంభించారు. వ్యూహాత్మకంగా సిద్ధమవుతున్న సోదరులకు దిగ్విజయ్‌సింగ్ మార్పుతో పెద్ద షాక్ తగిలిగింది. ఆయన స్థానంలో ఉత్తమ్‌ను నూటికి నూరు శాతం సమర్థించే కుంతియా పగ్గాలు చేపట్టడం బ్రదర్స్‌కు కాంగ్రెస్ పార్టీలో ఇబ్బందికర పరిణామమే. గాంధీ భవన్‌లో గూడూరు నారాయణరెడ్డిపై రాజగోపాల్ రెడ్డి చేయి చేసుకొని ఇప్పటికే అధిష్ఠానం దృష్టిలో పడ్డారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీలో బ్రదర్స్ మనుగడ ఎలా ఉంటుంది, ఏ మేరకు వారి మాట చెల్లుబాటు అవుతుంది అన్న ప్రశ్నలు సోదరుల అనుచరులను వేధిస్తున్నారు. ఒకవేళ అందరినీ కాదని ముందుకు వెళ్ళి టికెట్లు సాధించుకున్నా సొంత పార్టీ నేతలు తమ నాయకులను గెలువనిస్తారా? అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. టీఆర్‌ఎస్ వైపు వెళ్ళడం ఇప్పట్లో సాధ్యం కాదని బ్రదర్స్ అనుచరులకు తేలిపోయింది. బ్రదర్స్ వరుసగా సీఎం కేసీఆర్‌పై విమర్శలు చేయడం, సీఎం కేసీఆర్ సైతం పరోక్షంగా బ్రదర్స్‌పై అసెంబ్లీలో వ్యాఖ్యలు చేయడం ఇరువురి మధ్య ఎడబాటును పెంచింది. ఇక మిగిలింది బీజేపీనే అమిత్ షా మొదటి దశ పర్యటనలో బ్రదర్స్ చేరిక ఖాయమని విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే అది ఒట్టిదేనని కాంగ్రెస్ పార్టీని ఎట్టి పరిస్థితుల్లో వీడబోమని బ్రదర్స్ ఖండించి పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టారు. మరోమారు అమిత్ షా పర్యటన నేపథ్యంలో ఆ పార్టీలో చేరికలపై పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. అమిత్ షా మలి దశ పర్యటనలో ఐదుగురు ఎమ్మెల్యేలు అది పెద్ద తలకాయలు ఉంటాయని ప్రచారం జరుగు తోంది. ముస్లిం మైనార్టీల ఓట్లు అధిక సంఖ్యలో ఉన్న నేపథ్యంలో బ్రదర్స్ బీజేపీ వైపు మొగ్గు చూపుతారా? అన్న ప్రశ్నలు విస్తృతంగా చర్చలో ఉండగా మోదీ ప్రభంజనంతో ఏదైనా జరుగొచ్చని బ్రదర్స్ అనుచరులు వ్యాఖ్యానిస్తున్నారు. ఏదీ ఏమైనా బ్రదర్స్ అదునుకోసం వేచి చూస్తున్నారు. వారి నిర్ణయం ఏదైనా అది సంచల నమే అన్న చర్చ సర్వత్రా నెలకొంది.

హరిత మార్కెట్‌యార్డు



కార్యాలయం స్థలంలో పచ్చదనం



గోదాం రహదారి వెంట ఉన్న చెట్లు

చండూరు : చండూరు మార్కెట్ యార్డ్‌లోకి అడుగు పెట్టామంటే చాలు అడవిలోకి అడుగుపెట్టిన అనుభూతి ఉంటుంది. అహ్లాదకర వాతావరణం, ఎత్తైన చెట్లను చూస్తుంటే వీటి సంరక్షణకు సిబ్బంది చూపిన శ్రద్ధ స్పష్టంగా కనిపిస్తుంది. ఇందులో అవి ఇవి అనకుండా మనకు పండ్లు, పూల మొక్కలు, వాతావరణాన్ని కాపాడేందుకు ఉపయోగపడే చెట్లు చాలావరకు కనిపిస్తాయి. స్వచ్ఛమైన గాలిని కావాలనుకునే వారు ఉదయం, సాయంకాలం వేళలో చండూరు మార్కెట్ యార్డ్‌లో కనిపిస్తారు. ఈ మార్కెట్ యార్డుకు మొత్తం 10ఎకరాల స్థలం ఉంది. అందులో కొంత స్థలాన్ని పాలశీతలీకరణ కేంద్ర ఏర్పాటుకు ఇచ్చారు. ఇందులో 5వరకు పెద్ద షెడ్లు, ఒక పెద్ద గోదాం ఉంది. మార్కెట్‌కోసం నిర్మించిన రెండు భవనాలను వ్యవసాయశాఖ, పశు వైద్యశాలకు కేటాయించారు. సుమారు 20రకాల 2500చెట్లు ఉన్నాయి. ఇందులో జామ, మామిడి, దానిమ్మ, అల్లనేరడు, చింత చెట్లు, పూల సంతతికి చెందిన పచ్చ గనేరు, బంతి, మందార చెట్లు, వాతావరణ కాలుష్యాని నివారించేడి ఉసిరి, కానుగ చెట్లు వీటితోపాటు టేకు, నల్లమద్ది లాంటి విలువైన చెట్లతోపాటు వేప, అడి తంగెడు, జకరంద, ఫెల్టోఫారమ్ లాంటి ఎన్నో రకాల చెట్లు మనకు కనిపిస్తాయి. పెద్ద చెట్లు 700లకు పైగా ఉన్నాయి. మూడవ విడత హరిత హారంలో బాగంగా స్థలం లేకున్నా చెట్లను పెంచడంలో ఉన్న శ్రద్ధతో 150 మొక్కలను నాటారు.

మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ



పైఅధికారుల ఆదేశం.. సిబ్బంది సహకారంతో నాటిన ప్రతి మొక్కను కాపాడేందుకు కృషిచేస్తున్నాం. కార్యాలయానికి రాగానే నాటిన మొక్కలను, చెట్లను పరిశీలించడం, వాటిపై జాగ్రత్తలు తీసుకోవడం స్బిబందికి దిన చర్యగా మారింది. అదరి కృషి ఫలితంగానే మార్కెట్ యార్డ్ పరిధిలో సుమారు 2500చెట్లను మనం చూడగలుగుతున్నాం.

- రఘుపతిరెడ్డి, మార్కెట్ సూపర్‌వైజర్

లింగయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

అడ్డగూడూరు: మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ నాయకుడు ఈదుల పరశురాములు తండ్రి లింగయ్య ఇటీవల మరణించగా బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగయ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. టీఆర్‌ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నాల వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ మంగిలిపల్లి లక్ష్మీ, ఉపసర్పంచ్ భూపతి నర్సింహ, మద్ది వెంకన్న, పి.జులియన్‌రెడ్డి, లక్ష్మినర్సు ఆయన వెంట ఉన్నారు.

మాదిగ విద్యార్థి జేపీసీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా దాసు

మోత్కూరు: తెలంగాణ మాదిగ విద్యార్థి జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు గద్దల అంజిబాబు తనను మాదిగ విద్యార్థి జేపీసీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించారని పట్టణానికి చెందిన కూరెళ్ల దాసు బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడతానన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

తిప్పర్తి: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలోని అనిశెట్టి దుప్పలపల్లి గ్రామం వద్ద అద్దంకి-నార్కట్‌పల్లి బైపాస్ రహదారిపై బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అంతయ్యగూడెం గ్రామానికి చెందిన దంపతులు సిరిగిరి సుధాకర్ రెడ్డి, సువర్ణ తమ పొలం వద్ద నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా మిర్యాలగూడ వైపు వెళ్తున్న లారీ బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్య భర్తలిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. హైవే పెట్రోలింగ్‌లో ఉన్న వారు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

లక్ష్మీదేవికాల్వ గ్రామానికి బస్సును పునరుద్ధరించాలి

అడ్డగూడూరు: మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని పలువురు విద్యార్థులు అధికారులను కోరారు. బుధవారం బస్సును పునరుద్ధరించాలని వలిగొండ-తొర్రూర్ రోడ్డులో బొడ్డుగూడెం స్టేజి వద్ద రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ రెండు రోజులుగా బస్సును రద్దు చేయడంతో వివిధ ప్రాంతాల్లో చదివే విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేక నష్టపోతున్నారన్నారు. లక్ష్మీదేవికాల్వ గ్రామానికి 15 సంవత్సరాల నుంచి సూర్యాపేట డిపో వారు ఆర్టీసీ బస్సు నడుపుతున్నారు. సంవత్సర కాలంగా బస్సు నడిచే వేళలను మార్చి విద్యార్థులకు, ప్రయాణికులకు ఉపయోగంలేని సమయంలో నడుపుతున్నారని పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు నెలకు రూ.350 చెల్లిస్తూ ఆటోల్లో వెళ్తున్నారన్నారు. ఈ రెండు గ్రామాల్లో సుమారు 60 మంది విద్యార్థులు విద్యాభ్యాసం కోసం మండలానికి వెళ్తుంటారని పేర్కొన్నారు. ఈ బస్సును రద్దు చేయకుండా సమయానుకూలంగా నడపాలని అధికారులను కోరారు. ధర్నాలో పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు ఉన్నారు.



బొడ్డుగూడెం వద్ద రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

ఎంఆర్ టీకాతో వ్యాధులు దూరం: లక్ష్మీనర్సింహ



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనర్సింహ

మోత్కూరు: ఎంఆర్ టీకాతో మిజిల్స్, రూబెల్లా వ్యాధులతో పాటు పలు వ్యాధులు దూరమవుతాయని రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా కన్వీనర్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఆర్ టీకాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరు ఎంఆర్ టీకా వేయించుకోవాలని సూచించారు. దీంతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ టీకాలు వేస్తారని తెలిపారు. మండలంలో 7,338 మంది 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ఎంఆర్ టీకాపై అవగాహన కల్పిస్తూ రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, తహసీల్దార్ జి.దశరథ, హెచ్ఎం ఎ.వెంకట్‌రెడ్డి, ఎపీవో కరుణాకర్, రెడ్‌క్రాస్ సంస్థ మోత్కూరు శాఖ కార్యదర్శి ఎస్ఎన్.చారి, కోశాధికారి ఎస్.భాస్కరాచారి, మాజీ అధ్యక్షుడు చింతల సత్యనారాయణరెడ్డి, భాస్కరరాజు, ఎం.సోమయ్య తదితరులున్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: పిచ్చయ్య



చెక్కులు అందజేస్తున్న సర్పంచ్ పిచ్చయ్య

మోత్కూరు: విద్యార్థులు చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సర్పంచ్ బయ్యని పిచ్చయ్య అన్నారు. బుధవారం ప్రతిభ కలిగి చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు శ్రీలక్ష్మీ ఆనంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో షిర్డీ సాయిబాబా ఆలయంలో విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న డి.రేపాకకు చెందిన కందుకూరి స్వాతికి రూ.10 వేలు, ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న మోత్కూరుకు చెందిన నాగవల్లి సాయినాథ్‌కు రూ.15 వేలు, సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఏల విజయకు రూ.7500 చెక్కులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ ఆనంది ఫౌండేషన్ ప్రతినిధి మొగుళ్లపల్లి సోమయ్య మాట్లాడుతూ ప్రతిభ ఉండి ఆర్థిక ఇబ్బందులతో చదవలేకపోతున్న విద్యార్థులను గుర్తించి తమ సంస్థ తగిన ఆర్థిక సహాయం అందించి వారు ఉన్నత చదువులు చదివేందుకు తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో కాంబోజు మహేందర్, ఎస్ఎన్.చారి, జి.వెంకటేశ్వర్లు, హెచ్.రమేష్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

16,500 డిటోనేటర్ల పట్టివేత

● కారు సీజ్, ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

తిరుమలగిరి: కారులో అక్రమంగా తరలిస్తున్న 16500 డిటోనేటర్లు పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించి సూర్యాపేట డీఎస్పీ సునీతామోహన్ తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి మహ్మద్ యాకూబ్‌పాషా, గఫార్‌ఖాన్, అన్వర్ కలిసి 9న ఈదులపర్రెతండా శివారులో శ్రీ వెంకటేశ్వర ఎంటర్ ప్రైజెస్ ఎక్స్‌ప్లోజివ్ సెంటర్‌కు కాపలాగా ఉన్న వాచ్‌మన్‌ను బెదిరించి డిటోనేటర్లను ఎత్తుకెళ్లారని తెలిపారు. 11 బాక్సుల్లో 16 500 డిటోనేటర్లను కారులో తరలిస్తుండగా తొర్రూర్ రోడ్డులో ఓ రైస్‌మిల్ వెనుకాల కారు వదిలి వెళ్లారన్నారు. ఈనెల 16న వదిలి వెళ్లిన కారును తీసుకెళ్లడానికి నిందితులు వచ్చారన్నారు. పోలీసులకు గ్రామస్థులు సమాచారం అందించడంతో వారు వెళ్లి కారు తనిఖీ చేశారు. కారులో ఉన్న యాకూబ్‌పాషా, గఫార్‌లను అరెస్టు చేయగా, మరో నిందితుడు మహ్మద్ అన్వర్ పారిపోయాడన్నారు. అరెస్టు చేసిన వారిని బుధవారం తుంగతుర్తి కోర్టుకు రిమాండ్ చేశామన్నారు. నిందితుడు యాకూబ్ పాషాపై పలు కేసులు నమోదయ్యాయని, జైలుకు కూడా వెళ్లివచ్చాడన్నారు. నిందితులను పట్టుకోవడంలో హెడ్‌కానిస్టేబుల్ వెంకన్న, హోంగార్డు వెంకన్న, నరేష్, రషీద్ కృషిని డీఎస్పీ అభినందించారు. తుంగతుర్తి సీఐ లక్ష్మణ్, తిరుమలగిరి ఎస్ఐ కె.మహేష్, సిబ్బంది వెంకన్న, నర్సయ్య, సతీష్ ఉన్నారు.

పాటిమట్లలో ఎస్సీ జనాభాను సవరించాలి

మోత్కూరు: మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఎస్సీ జనాభాను సవరించాలని సామాజిక కార్యకర్త కుర్మేటి యాదయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్‌కు బహిరంగ లేఖ రాశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుమారు 280 మంది ఎస్సీ జనాభా ఉండగా ప్రభుత్వ లెక్కల్లో కేవలం 38 మందినే చూపుతున్నారన్నారు. దీంతో ఎస్సీ కమ్యూనిటీకి అందాల్సిన ప్రయోజనాలు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో సుమారు 76 కుటుంబాలు ఉన్నాయని, ఆరు ఎస్‌హెచ్‌జీ గ్రూపులు, ఒకటి నుంచి పదవ తరగతిలోపు విద్యార్థులు 30 మంది, అంగన్‌వాడీ విద్యార్థులు 14 మంది ఉన్నారన్నారు. తమ గ్రామంలో ఎస్సీ జనాభాను తక్కువగా చూపడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఎస్సీ సబ్ ప్లాన్, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అందకుండా పోతున్నాయన్నారు. రీసర్వే జరిపించి వాస్తవ ఎస్సీ జనాభాను ప్రభుత్వ లెక్కల్లో చూపి అన్ని ప్రయోజనాలు అందించాలని ఆయన కోరారు.

తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

మోత్కూరు: తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పలువురు తపాలా ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని సబ్ పోస్టాఫీసు పరిధిలో పనిచేస్తున్న తపాలాశాఖ గ్రామీణ డాక్ సేవకులు బుధవారం నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహ, కమలేష్‌చంద్ర కమిటీ నివేదికను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీడీఎస్‌లకు 8 గంటలు పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలని కోరారు. ఢిల్లీ, మద్రాస్ క్యాట్ తీర్పుననుసరించి పింఛన్ సదుపాయం కల్పించాలన్నారు. టార్గెట్ల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేవరకు ఉద్యమం చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఎండి.మౌలానా, కార్యవర్గ సభ్యులు బండి ఉప్పలయ్య, ఎస్‌కె.జహంగీర్, మురళి, రమేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

ajbngpc@
gmail.com

4

ఆలేరు

యాదాద్రిభువనగిరి ● గురువారం 17 ఆగస్టు 2017

ఆలేరు ● బొమ్మలరామారం ● యాదగిరిగుట్ట ● రాజాపేట ● తుర్కపల్లి ● ఆత్మకూరు (ఎం) ● మోటకొండూర్

మల్లేశానికి ఘన సన్మానం

ఆలేరు : స్థానిక క్లాత్ మర్చెంట్ అసోసియేషన్ 21వ వార్షికోత్సవం సందర్భంగా సభ్యులు పట్టణానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆసు యంత్రం సృష్టికర్త చింత కింది మల్లేశాన్ని శాలువా తో ఘనంగా సత్కరించి అభినం దనలు తెలిపారు. అంతకుముందు అమ్మఒడి అనాథ ఆశ్రమంలో మానసిక వికలాంగులకు, జీవనజ్యోతి అనాథ ఆశ్రమం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బేతి కృష్ణహరి, వ్యవస్థాపక అధ్యక్షుడు పసుపునూరి వీరేశం, ప్రభుత్వ యువజన అవార్డు గ్రహీత తిరునగరి శ్రీనివాస్, సభ్యులు బింగి నర్సింహులు, చొల్లేటి ప్రకాశ్, పవన్, రవి, రాంచందర్, సిద్ధిరాజు, రమేష్, సుధాకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా సునీత జన్మదిన వేడుకలు

రాజాపేట : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని టీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో బుధవారం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వేడుకల్లో పట్టణ శాఖ అధ్యక్షుడు దాచెపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ కృష్ణ, సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటేశం, నాయకులు వీరేశం, ఉపేందర్, సోమలింగం, సత్యనారాయణ, రమాదేవి, విజయ పాల్గొన్నారు.

మోటకొండూర్ : ఎమ్మెల్యే సునీత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రానికి చెందిన పలువురు టీఆర్ఎస్ నాయకులు బుధవారం హైదరాబాద్‌లో ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పార్టీ మండల నాయకులు ఎగ్గిడి బాలయ్య, బొట్ల యాదగిరి, పాండు, వెంకటేష్, మధు, నర్సింగ్‌యాదవ్, వీరస్వామి పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఆల్డా చైర్మన్ పిచ్చిరెడ్డి

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కూరెళ్ల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన ఆల్డా చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి బుధవారం పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ.10వేల విలువైన గణితం, పరిసరాల విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు 54మంది విద్యార్థులకు అందించారు. ప్రతీ సంవత్సరం మోతె పిచ్చిరెడ్డి ముందుకొచ్చి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ప్లే ట్లు, గ్లాసులు అందిస్తున్నందుకు పాఠశాల హెచ్ఎం కట్ట రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు ముందుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య, ఉపసర్పంచ్ ఎరుకల స్వామి, హెచ్ఎంలు బి.శ్రీనివాస్, కె.రమేష్, ఎస్ఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.



బోనాలతో ర్యాలీగా వెళ్తున్న మహిళలు

ఘనంగా ముత్యాలమ్మకు బోనాలు

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పల్లెర్ల గ్రామంలో ముత్యాలమ్మ దేవతకు బుధవారం ఘనంగా బోనాలు సమర్పించారు. భక్తి శ్రద్ధలతో తయారు చేసిన బోనాలను మహిళలు డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు యువజన సంఘం గ్రామ అధ్యక్షుడిగా నాగరాజు

ఆత్మకూరు(ఎం) : మండలం కొరటికల్ గ్రామంలో బుధవారం అల్లూరి సీతారామరాజు యువజన సంఘం సమావేశం నిర్వహించారు. యువజన సంఘం గ్రామ అధ్యక్షుడిగా చుంచు నాగరాజు, ఉపాధ్యక్షుడిగా కట్టెకోల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ జహంగీర్, క్రీడల కార్యదర్శిగా నరేష్, సాంస్కృతిక కార్యదర్శిగా నరేష్, ప్రచార కార్యదర్శులుగా నాగరాజు, మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వెజిట్రబుల్స్



● కోతుల బెడద, రియల్ భూమ్‌తో తగ్గిన కూరగాయల సాగు ● చుక్కలనంటుతున్న ధరలు

(రాజాపేట)

పట్టణాల్లోనే గాక పల్లెల్లో సైతం కూరగాయల ధరలు చుక్కలనంటుతున్నాయి. ఏ కూరగాయ కొనాలన్న ధరలు విపరీతంగా పెరిగి వినియోగదారులకు ఘాటెక్కిస్తున్నాయి. మండలంలో బేగంపేట, రేణుకుంట, కొండ్రేడిచెరువు, సింగారం, జాల, బొందుగుల గ్రామాల్లో కూరగాయలను అధికంగా పండించేవారు. కోతుల బెడద, రియల్ ఎస్టేట్ వ్యాపారం, భూగర్భజలాలు అడుగంటడంతో కూరగాయల సాగు పూర్తిగా తగ్గిపోయింది. అక్కడక్కడ పంటలకు వలలు ఇతర ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి కొద్దిగా కూరగాయలు, పండిస్తున్నారు. మండలంలో వారంలో మూడ్రోజులు సంత జరుగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి కూరగాయల వ్యాపారులు కూరగాయలు తెచ్చి విక్రయిస్తున్నారు. కూరగాయల సాగు తగ్గడంతో ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. టమాట కిలో రూ.80, పచ్చిమిర్చి కిలో రూ.60, మిగితా కూరగాయలు కిలో రూ.40కు తక్కువ గాకుండా విక్రయిస్తున్నారు. దీంతో రూ.200 చెల్లిస్తే గాని వారం పాటు కూరగాయలు ఒక కుటుంబానికి సరిపోవడం లేదు. విపరీతంగా పెరిగిన ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కూరగాయల సాగుపై రైతులను చైతన్యం చేయాల్సిన అవసరముంది. కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.





సాగు విస్తీర్ణం తగ్గింది

భూగర్భజలాలు అడుగంటడం, రియల్ ఎస్టేట్ వ్యాపారం, కోతుల బెడదతో కూరగాయాల సాగు తగ్గింది. దిగుబడి తగ్గడంతో ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో ఏది కొనాలన్నా కిలో రూ.40నుంచి రూ.60 ధర పలుకుతోంది.

- కొల్లూరు స్వామి, బొందుగుల

మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌పై విస్తృత ప్రచారం



మోటకొండూరు : విద్యార్థులతో ర్యాలీ తీస్తున్న శ్రవణ్‌కుమార్



ఆత్మకూరు(ఎం)లో విద్యార్థులతో ర్యాలీ

మోటకొండూర్ : 9నెలల నుంచి 15సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని కోరుతూ పీహెచ్‌సీ వైద్యుడు శ్రవణ్‌కుమార్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో బుధవారం అవగాహన ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నుంచి సెప్టెంబర్ 23వ తేదీ వరకు మండలంలో 15సంవత్సరాల లోపు 3,471 మంది పిల్లలకు అన్ని పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ర్యాలీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీకే.రాజారెడ్డి, ఆస్పత్రి సిబ్బంది ప్రవీణ్‌కుమార్, దేవావర, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : చిన్నారులకు సోకే ప్రమాదకరమైన తట్టు, రూబెల్లా వ్యాధి నివారణకు ప్రభుత్వం చేపడుతున్న టీకాల కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తట్టు, రుబెల్లా వ్యాధిని నివారించేందుకు చేపట్టిన వ్యాక్సిన్ మండలవ్యాప్తంగా 9నెలల నుంచి 15సంవత్సరాల లోపు పిల్లలకు టీకాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సుమారు 20మందికి పైగా వైద్య సిబ్బంది గురువారం నుంచి సెప్టెంబర్ 23వరకు టీకాలు వేస్తారని, ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పరిశ్రమల వద్ద కార్మికుల పిల్లలకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. సుమారు మండలవ్యాప్తంగా 7630మంది చిన్నారులను గుర్తించామన్నారు. మరో 15రోజులు ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలో టీకాలు వేస్తామన్నారు. ఒక్క వ్యాక్సిన్ సుమారు రూ.600 విలువ గలదన్నారు. టీకాలు వేసే సమయాన తల్లిదండ్రులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.

ఆత్మకూరు(ఎం) : మండలకేంద్రంలోని పీహెచ్‌సీ సిబ్బంది బుధవారం ఎంఆర్ టీకాపై విద్యార్థులతో మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వారు 9నెలల నుంచి 15ఏళ్ల పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని సూచించారు.

జీడీఎస్‌లందరినీ రెగ్యులర్ చేయాలి

తుర్కపల్లి : తపాల శాఖలో ఎన్నో ఏళ్ళుగా పనిచేస్తున్న జీడీఎస్ (గ్రామీణ డాక్ సే వక్)లను రెగ్యులరైజ్ చేయాలని భువనగిరి సబ్ డివిజనల్ తపాల ఉద్యోగులు కె.శ్రీనివాస్, రేసోజు భవాని కేంద్ర ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. క్యాట్, ఢిల్లీ, మ ద్రాస్ బెంచ్ తీర్పు మేరకు జీడీఎస్‌లకు పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు ఇస్తున్న అలవెన్స్‌లను జీడీఎస్‌లకు వర్తింపజేయాలన్నా రు. ఈ నెల 16నుంచి దేశవ్యాప్తంగా జీడీఎస్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెలో యూనియన్‌లకు అతీతంగా అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో తపా లా ఉద్యోగులు బరిగె లక్ష్మీనారాయణ, నవీన్, శ్రీనివాస్, యాదగిరి, నర్సింహ పాల్గొన్నారు.



నిరసన వ్యక్తంచేస్తున్న తపాలా ఉద్యోగులు

రాజాపేట : తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ తపాల ఉద్యోగులు మండలంలోని రఘునాథ్‌పూర్ సబ్ పోస్టాఫీసు ఎదుట బుధవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో త పాలా ఉద్యోగులు మురళి, చంద్రశేఖర్, బు చ్చిరెడ్డి, రమేష్, శ్రీనివాస్, మల్లేశం, శ్వేత, స్వాతి, జ్యోతి, హుస్సేన్ పాల్గొన్నారు.

ajbngpc@gmail.com



నేటి నుంచి షిర్డీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

బీబీనగర్ : మండలంలోని భట్టుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శిర్డీ సాయిబాబా ఆలయంలో నేటి నుంచి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు కాటెపల్లి అంజనేయులుగౌడ్ తెలిపారు. గురువారం నుంచి మూడ్రోజుల పాటు వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

సబ్సిడీ.. నీళ్లపాలు

● తీవ్ర కరువుతో సాగుకు వినియోగించని డ్రిప్ పైపులు ● ఇతరాత్ర అవసరాలకు వినియోగం



పశువుల కొట్టానికి ఫెన్సింగ్‌గా వాడిన డ్రిప్ పైపు



వృథాగా పడిఉన్న డ్రిప్ పైపు



మంచానికి నవారుగా వాడిన డ్రిప్ పైపు

(భువనగిరి రూరల్)

తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా భూగర్భ జలాలు అడుగంటి బోరుబావులు ఎండిపోయాయి. దీంతో ఉద్యానవన శాఖ రైతులకు సబ్సిడీపై అందించిన డ్రిప్ పైపులు నిరూపయోగంగా మారి ప్రభుత్వ లక్ష్యం నెరవేరట్లేదు. భువనగిరి డివిజన్ పరిధిలో సకాలంలో వర్షాలు కురవక సుమారు 80శాతం బోర్లు అడుగంటి పోయాయి. ఈ ప్రాంతంలో బోరు నీటిపై ఆధారపడిన రైతులు పండ్ల తోటలు, కూరగాయాల పంటకు డ్రిప్ పైపుల సాయంతో సాగు చేస్తారు. కాగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోవడంతో నీళ్లు లేక తీవ్ర కరువుతో రైతులు డ్రిప్ పైపులను పొలాల నుంచి తొలగించి ఇతరాత్ర అవసరాలకు వినియోగించుకోవడం గమనార్హం. డ్రిప్ పైపులను మంచానికి నవారు మాదిరిగా అల్లుకోవడం, పశువుల కొట్టానికి ఫెన్సింగ్‌గా, పశువులను కట్టేందుకు, పశుగ్రాసం (గడ్డి మోపులను) కట్టేందుకు, బట్టలు ఆరవేసుకునేందుకు తాడుగా, ఇతరాత్ర అవసరాలకు వినియోగిస్తున్నారు. మరికొంత మంది రైతులు గత్యంతరం లేక పశువుల కొట్టంలో వృథాగా పడివేస్తున్నారు. భువనగిరి పరిసర ప్రాంతాలల్లో వ్యవసాయ బావుల వద్ద ఇలాంటి దృశ్యాలు ఎక్కడ చూసిన కొకొల్లలుగా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు ఈ ప్రాంతాల రైతులకు సాగునీరు అందించే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



సమ్మెలో పాల్గొన్న సెర్ఫ్ ఉద్యోగులు

సెర్ఫ్ ఉద్యోగుల సమ్మె

భువనగిరి రూరల్ : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సెర్ఫ్ ఉద్యోగులు స్థానిక డీఆర్‌డీవో కార్యాలయం ఎదుట బుధవారం సమ్మె చేపట్టారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న మండల స్థాయి ఆపరేటర్స్, అకౌంటెంట్ల నిరవధిక సమ్మె చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ఆపరేటర్స్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పి.సంతోష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం తమ సేవలను గుర్తించి హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించేవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సురేష్, స్వప్న, నర్మద, లత, రజిత, భాగ్య, షాహీన్, లక్ష్మి పాల్గొన్నారు.



కిష్టయ్యను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

భువనగిరి రూరల్ : అంకితభావం, క్రమశిక్షణతో ప్రజలకు సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులను సమాజం ఎప్పటికి మరవదని మునిసిపల్ మాజీ చైర్మన్ కొల్పుల కమలాకర్ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సబార్డినేట్ కొల్పుల కిష్టయ్య సీఎం కేసీఆర్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రం, అవార్డు అందుకున్న సందర్భంగా ముదిరాజు పెద్దమ్మ గుడి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం ఆయన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొల్పుల కృష్ణ, నాయకులు సత్యనారాయణ, ఇస్తారి, ఉపేందర్, రమేష్, గోపాల్, గణేష్, భాస్కర్, వెంకటేష్ పాల్గొన్నారు.



పిల్లల పేరున ఎఫ్‌డీ పత్రాలను అందిస్తున్న పూర్వ విద్యార్థులు

సహచర కుటుంబానికి పూర్వ విద్యార్థుల సాయం

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామంలో 1997-98 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమ స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ఔదార్యం చాటుకున్నారు. తమ బ్యాచ్‌కు చెందిన చిన్నగళ్ల గిరిబాబు గతేడాది మృతి చెందడంతో అతని ఇద్దరి ఆడపిల్లలు పెద్దదిక్కును కొల్పోయారు. పైగా బీద కుటంబం కావడంతో పిల్లల భవిష్యత్ దృష్ట్యా అవసరాల నిమిత్తం సహచర పూర్వ విద్యార్థులంతా కలిసి ఇద్దరు పిల్లల పేరు మీద బుధవారం రూ.10వేల చొప్పున ఫిక్స్ డిపాజిట్ చేసి సంబంధిత పత్రాలను సర్పంచ్ శివగళ్ల ఇస్తారి ద్వారా బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సహచర స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం అభినందనీయమన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం : సీపీఎం

భువనగిరి కలెక్టరేట్ : అప్పుల భారంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతాంగాన్ని ఆదుకోవడంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు విమర్శించారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన సీపీఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆత్మహత్యలకు పాల్పడిన రైతులకు సంబంధించిన రుణాన్ని ప్రభుత్వం తక్షణమే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర వైఖరికి నిరసనగా ఈ నెల 19న జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్, ఎంబీసీ రాష్ట్ర కన్వీనర్ పైళ్ల ఆశయ్య, సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, కల్లూరి మల్లేశం, వేముల మహేందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

పేద కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



ఆర్థిక సాయమందిస్తున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జైపాల్‌రెడ్డి

బీబీనగర్ : మండలంలోని రహీంఖాన్‌గూడెం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బెజవాడ శిరీష వివాహం సందర్భంగా పెళ్లి ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆర్థిక సాయమందించారు. బుధవారం యువతి వివాహం సందర్భంగా ఎమ్మెల్యే తరపున టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బొక్క జైపాల్‌రెడ్డి పెళ్లి కూతురు తండ్రి సురేశ్‌కు రూ.25వేల నగదు అందించారు. ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యేకు ఆ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల అశోక్, ప్రధాన కార్యదర్శి పంజాల సతీష్‌గౌడ్, నాయకులు మంచాల నరహరి, సత్యనారాయణ, సర్పంచ్ సత్యనారాయణగౌడ్, ఆటం కిరణ్ కుమార్ ఉన్నారు.

లోక్‌సత్తా రాష్ట్ర కార్యవర్గ, జిల్లా అధ్యక్షుల నియామకం

కొత్తపేట : లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నందిపేట రవీందర్ రాష్ట్ర కార్యవర్గాన్ని, జిల్లా అధ్యక్షులను ప్రకటించారు. కొత్తపేటలోని లోక్‌సత్తా కార్యాలయంలో బుధవారం పార్టీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, వైద్యం, ఉపాధి తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామన్నారు. పార్టీ మాజీ అధ్యక్షుడు పాండురంగారావును జాతీయ కమిటీకి సిఫారసు చేశామని తెలిపారు. అనంతరం ఆయన నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అల్లేని నిఖిల్, ఉపాధ్యక్షులుగా పూడూరి శ్రీనివాసరావు, కార్యదర్శిగా ఏ.జయంత్‌రావు అధికార ప్రతినిధులుగా జిన్నేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బాలస్వామి తదితరులు నియమితులయ్యారు. అదేవిధంగా సూర్యాపేట - నాగరాజు, నల్గొండ - ప్రతాప్, యాదాద్రి - కే.మల్లేశాన్ని నియమించారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 17-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ

ఇండేన్ ఆగస్టు10 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 20, సొరకాయ14, టమాట46, చిక్కుడు36, క్యాప్సికం42, గోకరకాయ24, మిర్చి (లావు)28, మిర్చి (సన్న)26, క్యారెట్50, క్యాబేజీ14, బిన్నీస్32, బెండకాయ20, దొండకాయ20, పొట్లకాయ16, చామగడ్డ28, కాకరకాయ18, బీరకాయ16, ఆలుగడ్డ16, ఉల్లిగడ్డ35, కీర18, ఉల్లిపొరక14, వంకాయ18.

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి

ఓంకార్- నక్షత్రం
వసుంధర- ఫిదా
భద్రాద్రి - దర్శకుడు
కేజేఆర్- గౌతమ్‌నంద

సత్ఫలితాలిస్తున్న 'త్రీ ఆర్స్' విధానం

- వెనుకబడిన విద్యార్థుల కోసం కొత్త విధానం
- ప్రత్యేక బోధనతో విద్యాప్రమాణాల పెంపునకు చర్యలు
- మార్గదర్శకాలు విడుదల చేసిన విద్యాశాఖ
- ఉపాధ్యాయులకు శిక్షణ పూర్తి

(మోత్కూరు)

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కొత్త ఆలోచనలు చేస్తోంది. ఇప్పటికే సమగ్ర మూల్యాంకణ విధానం అమలవుతుండగా, ఇప్పుడు కొత్తగా త్రీ ఆర్స్ (రీడింగ్, రైటింగ్, రీజనింగ్) పద్ధతి అమల్లోకి వచ్చింది. దీంతో విద్యా ప్రమాణాలు పెరగడంతో పాటు గుణాత్మకమైన విద్యనందించేందుకు కృషి జరుగుతోంది. గత నెలలో ఉపాధ్యాయులకు త్రీ ఆర్స్ విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ నెల 1 నుంచి అన్ని పాఠశాలల్లో త్రీ ఆర్స్ విధానాన్ని అమలు చేస్తున్నారు. చదువులో బాగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి తెలుగు, ఇంగ్లీష్, గణితంలో ప్రత్యేక శిక్షణనిస్తారు. ప్రతిరోజూ తరగతి పాఠ్యాంశాలతో పాటు త్రీ ఆర్స్‌ను బోధించాల్సి ఉంటుంది. త్రీ ఆర్స్ విధానం అమలుకు ప్రభుత్వం ఇచ్చిన సమయం సరిపోవడం లేదని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఇంతవరకు పాఠశాలలకు సంబంధిత మెటీరియల్ సైతం అందలేదని పేర్కొంటున్నారు.

అన్ని పాఠశాలల్లోనూ అమలు

ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వం నూతనంగా త్రీ ఆర్స్ విధానాన్ని ప్రవేశపెట్టింది. చాలామంది విద్యార్థులకు కనీస పరిజ్ఞానం ఉండటం లేదని గ్రహించిన ప్రభుత్వం త్రీ ఆర్స్ పద్ధతిని ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమంలో బాగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి తె లుగు, ఇంగ్లీష్ రాయడం, చదవడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు పూర్తి చేయడం లాంటి అభ్యాసన కార్యక్రమాలు చేయిస్తారు. త్రీ ఆర్స్ విధానంలో ఎలా బోధన చేయాలన్న దానిపై రాష్ట్ర విద్య, పరిశోధన శిక్షణ సంస్థ, సర్వశిక్షా అభియాన్ సంయుక్తంగా పుస్తకాలు తయారు చేసి పంపిణీ చేయాల్సి ఉండగా నేటికీ పాఠశాలలకు అందలేదు. ఉపాధ్యాయులు నెట్‌లో డౌన్‌లోడ్ చేసుకుని బోధన ప్రారంభించారు. ఇందులో పిల్లలు తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో చిన్న పేరాతో పాటు చిన్న కథలు, గేయాలు నేర్చుకునే విధంగా వారిని సన్నద్ధం చేయాల్సి ఉంటుంది. త్రీ ఆర్స్ విధానాన్ని అమలు చేసేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి ఓ క్యాలెండర్‌ను రూపొందించుకోవాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. త్రీ ఆర్స్ విధానం తమపై అదనపు భారమని కొందరు ఉపాధ్యాయులు అంటుండగా వెనుకబడిన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


త్రీ ఆర్స్ విధానంలో బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు

'త్రీ ఆర్స్' బోధన ఇలా...

- పాఠశాలల్లో త్రీ ఆర్స్ కార్యక్రమాన్ని 45నుంచి 60రోజులు నిర్వహించాలి
- ప్రాథమిక పాఠశాలల్లో ఉదయం రెగ్యులర్ తరగతులు బోధించాలి
- తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానాన్ని ఒక్కో సబ్జెక్టుగా బోధించాలి
- మధ్యాహ్నం మూడు పీరియడ్లు త్రీఆర్స్ కోసం కేటాయించాలి
- పీరియడ్ల వారీగా తెలుగు, ఇంగ్లీష్, గణితం బోధించాలి
- త్రీ ఆర్స్ విధానం అమలు చేయడానికి హెచ్‌ఎం రెండు నెలల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక కార్యాచరణ (టైం టేబుల్) రూపొందించాలి
- విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఎంత మంది చదుర్విధ ప్రక్రియ చేయగలరో గుర్తించాలి
- పరీక్షల అనంతరం త్రీఆర్స్‌కు తీసుకోవాల్సిన విద్యార్థులను, అవసరం లేని విద్యార్థులను వేరు చేసి అభ్యాసన తరగతులను ప్రారంభించాలి.

ఉన్నత పాఠశాలల్లో...

- త్రీ ఆర్స్ కార్యక్రమం నుంచి పదో తరగతి విద్యార్థులను మినహాయించాలి.
- తెలుగు, ఇంగ్లీష్ చదవడం, రాయడం రావాలి.
- గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలకు చెందిన లెక్కలు చేయగలిగి ఉండాలి.
- ఇందుకోసం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలి.
- త్రీ ఆర్స్‌కు తీసుకోవాల్సిన విద్యార్థులను, అవసరం లేని విద్యార్థులను వేరు చేసి వివరాలను ప్రధానోపాధ్యాయులు తమ వద్ద ఉంచుకోవాలి.
- పరీక్షలో ఏ సబ్జెక్టులో త్రీ ఆర్స్ రాని వారు ఎక్కువ ఉన్నారో గుర్తించి గ్రూపులుగా విభజించాలి.
- 20 నుంచి 30 మందిని ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి ఒక్కో గ్రూపునకు ఒక్కో ఉపాధ్యాయున్ని కేటాయించాలి.
- తెలుగు, సాంఘికశాస్త్రం, హిందీ సబ్జెక్టుల ఉపాధ్యాయులను తెలుగు కోసం, గణితం, భౌతికశాస్త్రం ఉపాధ్యాయులను గణితం కోసం, ఇంగ్లీష్, జీవశాస్త్రం ఉపాధ్యాయులను ఇంగ్లీష్ కోసం బాధ్యతలు అప్పగించాలి.

త్రీ ఆర్స్ బోధన లక్ష్యాలు

- త్రీ ఆర్స్ కార్యక్రమం పూర్తయ్యే సరికి విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్‌లో చదవడం, రాయడం, పాఠాలు అర్థం చేసుకోవడం, తెలిసిన విషయాలను ఐదారు వాక్యాలతో కూడిన పేరా రాయడం రావాలి.
- త్రీ ఆర్స్‌కు వచ్చిన వారు తెలుగు, ఇంగ్లీష్‌లో కథలు, పాటలు, గేయాలు, వ్యాసాలు, శతక పద్యాలు ధారాళంగా చదివి అర్థం చేసుకోగలగాలి. చిన్న కథలు, వ్యాసాలు, దరఖాస్తులు, లేఖలు, సంభాషణలు రాయగల్గేలా అభ్యాసనం చేయించాలి.
- గణితంలో చతుర్విధ ప్రక్రియలకు చెందిన లెక్కలు చేయగల్గేలా అభ్యాసనం చేయించాలి.
- త్రీ ఆర్స్‌కు వచ్చిన వారికి 6, 7, 8 తరగతుల్లో గణిత అధ్యాయాలకు సంబంధించిన ప్రాథమిక సూత్రాలపై అవగాహన కల్పించాలి.
- త్రీ ఆర్స్‌పై వారానికోసారి విద్యార్థుల ప్రగతిని తెలుసుకోవాలి.
- ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షించి కార్యాచరణ ప్రణాళికలో విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకున్నారా లేదా అన్న విషయాలను తెలుగుసుకోవాలి.

వంద రోజులకు పెంచాలి



త్రీ ఆర్స్ విధానం అమలుకు ప్రస్తుతం విధించిన 45 నుంచి 60 రోజుల గడువును విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్న పాఠశాలలకు వంద రోజులకు పెంచాలి. ప్రభుత్వం మాడ్యుల్స్ అందిస్తామని నేటికీ అందించలేదు. వెంటనే అందించాలి. ఈ విధానంతో వెనుకబడిన విద్యార్థులకు చాలా మేలు జరుగుతుంది.

- ఎ.వెంకట్‌రెడ్డి, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం

హాజరు శాతం లేకుంటే

అడ్మిషన్ రద్దు

- *ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్*

నల్లగొండ విద్య: మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధి లోని అన్ని డిగ్రీ, పీజీ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం 75శాతం కంటే తక్కువగా నమోదైతే అడ్మిషన్‌ను రద్దు చేస్తామని ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ హెచ్చరించారు. బుధవారం ఎంజీయూలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంజీయూలో ఎంఏ, ఎంకాం, ఎంఎస్‌సీ, ఎంఎస్‌డబ్ల్యూ, బీఏ, బీకాం, బీయస్సీ, ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశం పొందిన విద్యార్థులు, ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు విధిగా తరగతులకు హాజరు కావాలన్నారు. లేకుంటే విద్యార్థుల అడ్మిషన్ రద్దు, డిటెండ్ చేస్తామన్నారు. ఫీల్డ్ వర్క్, ప్రయోగశాలల్లో వందశాతం హాజరు ఉండాలన్నారు. ప్రతివిద్యార్థి హాజరును బయోమెట్రిక్, హాజరు పట్టికల ద్వారా అధ్యాపకులు నమోదు చేయాలన్నారు.

ప్రతి కళాశాలలో సబ్జెక్ట్, కోర్సులవారీగా హాజరును ప్రతినెల చివరిలో నోటీసు బోర్డులపై ప్రదర్శించి, ఆ నివేదిక కాపీలను యూనివర్సిటీ పరీక్షల విభాగంలో సమర్పించాలని ఆదేశించారు. హాజరుశాతంలేని విద్యార్థులకు ముందస్తుగా నోటీసులు జారీ చేసి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. జూన్ 12వ తేదీనుంచే రెండో సంవత్సరం తరగతులు, 5వ తేదీ నుంచి డిగ్రీ మూడో సంవత్సరం తరగతులు, ఈనెల 7వ తేదీనుంచి పీజీ మొదటి, డిగ్రీ ప్రథమ, ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభమయ్యాయన్నారు. తరగతులకు హాజరు కాని విద్యార్థులు వెంటనే హాజరు కావాలని, హాజరుశాతం 75 లేకుంటే ఇంటర్నల్ పరీక్షలకు అనుమతించేది లేదన్నారు. అదేవిధంగా స్కాలర్‌షిప్‌ను కూడా రద్దు చేస్తామన్నారు.

ప్రైవేట్ కోసమే నిమ్స్‌పై నిర్లక్ష్యం

- నయీం డంపుల కోసమే ఎన్‌కౌంటర్
- టీపీసీసీ అధ్యక్షుడిని 2019వరకు కొనసాగించే అధికారం కుంతియాకు ఎక్కడిది..?
- 2014లో విఫలమైన టీంను హైకమాండ్ కొనసాగించదు
- ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : సీఎం కేసీఆర్ బంధువులకు హైదరాబాద్‌లో గల ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రులకు మేలు చేయడానికే ప్రభుత్వం బీబీనగర్ నిమ్స్ వైద్యసేవలు ప్రారంభించడంలో తీవ్ర జాప్యం చేస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. జిల్లాకేంద్రంలోని రహదారి బంగ్లాలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడారు. ఉద్యమ సమయంలో నిమ్స్‌పై ఎం తో మాట్లాడిన కేసీఆర్ ముఖ్యమంత్రి అయి మూడేళ్లయినా వైద్య సేవలు అందించట్లేదన్నారు. సీమాంధ్ర కాంట్రాక్టర్లకు వేల కోట్లు దోచి పెట్టడానికి ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం పేదలకు వైద్యమందించే నిమ్స్‌కు రూ.300 కోట్లు ఇవ్వలేక పోతుందన్నారు. 15ఏళ్ల పాటు ప్రజలను పీడించి దోచుకున్న వేల కోట్ల రూపాయల డంపుల కోసమే టీఆర్ఎస్ ప్రభు త్వం గ్యాంగ్‌స్టర్ నయీంను ఎన్‌కౌంటర్ చేసిందని ఆరోపించారు. నయీం హతమై ఏడాదైనా అతడు దోపిడీ చేసి దాచుకున్న వేల కోట్లు ఎక్కడ.. డైరీని ఏం చేశారు.. అతడితో అంటకాగిన రాజకీయ నాయకులు, పోలీసులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. బెదిరించి ఆక్రమించిన ఒక్క స్థలాన్ని సైతం ఇంత వరకు ప్రజలకు ఎందుకు అప్పగించడం లేదన్నారు. పదవుల్లో గల ప్రజాప్రతినిధులు యథేచ్ఛగా పైరవీలు సాగిస్తున్నారన్నారు. ఒక్క నయీంను చంపిన ప్రభుత్వం అదే వ్యవహారాలు చేసే వందమందిని సృష్టించిందని, ఉమ్మ డి నల్లగొండ జిల్లాలోనే పది మంది నయా నయీంలు రాజ్యమేలుతున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభు త్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. నిజమైన ఉద్యమకారుడు కొదండరాం వంటి వారిని బయటతిరగకుండా అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

టీపీసీసీ అధ్యక్షుడిని కొనసాగించే అధికారం కుంతియాకు ఎక్కడిది?

టీపీసీసీ అధ్యక్షుడిగా 2019 ఎన్నికల వరకు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జిగా తానే కొనసాగుతానని ప్రకటించే అధికారం ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఆర్‌సీ కుంతియాకు ఎక్కడిదని ప్రశ్నించారు. ఈ విషయం సోనియా గాంధీ లేదంటే రాహుల్‌గాంధీ చెప్పాలన్నారు. దిగ్విజయ్‌సింగ్‌ను మార్చుతూ ఏఐసీసీ అదనపు కార్యదర్శిగా ఉన్న కుంతియాను కార్యదర్శిగా, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమించారని, గతంలో టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యను కేవలం 8నెలలలోనే మార్చిన సంగతి తెలిసిందేనన్నారు. ఇప్పటికే రెండున్నరేళ్లు పదవి కాలం ముగిసిన ఉత్తమ్‌ను కొనసాగిస్తారా.. లేదాన్నది హైకమాండ్ నిర్ణయించాలన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చినా.. రాష్ట్రంలో విఫలమైన టీమ్‌నే తిరిగి కొనసాగిస్తారని అనుకోవడం లేదని, కార్యకర్తలు నిరాశ చెందవద్దని ధైర్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలతో కలిసి ఉద్యమించి, పదవులు త్యాగం చేసి, పార్లమెంట్‌లో పోరాడిన నిజమైన కాంగ్రెస్ నేతలకు బాధ్యతలు అప్పగిస్తుందని అశాభావం వ్యక్తంచేశారు. అధిష్టానం సరైన సమయంలో.. సరైన నిర్ణయం తీసుకుంటుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంపై సమర్థవంతంగా పోరాడే నాయకులనే అధిష్టానం నియమిస్తుందన్నారు. విలేకరుల సమావేశంలో మునిసిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, భువనగిరి నియోజకవర్గ నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తంగెళ్లపల్లి రవికుమార్, స్థానిక నాయకులు భువనగిరి వెంకటరమణ, యాగ నాగరాజు, మందడి ఉదయ్‌రెడ్డి, ఈరపాక నర్సింహ, రావుల రాజు, బర్రె నరేష్, సయ్యద్ ముల్తాన్‌షా, బండారు అశోక్‌వర్ధన్, వేద వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.


సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ అనితారామచంద్రన్

పకడ్బందీగా రికార్డులు తయారు చేయాలి

- *కలెక్టర్ అనితారామచంద్రన్*

చౌటుప్పల్ టౌన్ : రైతుల పట్టా భూముల రికార్డుల్లో నెలకొన్న సమస్యలపై పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ అనితారామచంద్రన్ సమీక్ష నిర్వహించారు. డివిజన్ పరిధిలోని చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం, రామన్నపేట, వలిగొండ, భూదాన్‌పోచంపల్లి మండలాల పరిధిలోని భూ ముల రికార్డుల్లో నెలకొన్న సమస్యల తక్షణ పరిష్కారానికి సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. చనిపోయిన వారి పేర్లను తొలగించి వాస్తవంగా రావాల్సిన పేర్లను రికార్డుల్లో పొందుపరచడం, మ్యానువల్‌లో ఉన్న పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, భూములకు సంబంధించిన అన్ని రకాల సమస్యలను సరి చేసి పకడ్బందీ రికార్డులు తయారీ చేయాలని ఆదేశించారు. రైతుల భూముల రికార్డుల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమీక్షలో ట్రైనీ కలెక్టర్ ప్రియాంక, జేసీ రవినాయక్, చౌటుప్పల్ ఆర్డీవో ఎస్.సూరజ్ కుమార్, ఆయా మండలాల తహసీల్దార్లు షేక్ అహ్మద్, శ్రీనివాస్ కుమార్, లక్ష్మి, భీంపాక యాదయ్య, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

మలేరియాపై యుద్ధం





- శాశ్వత నిర్మూలనకు సమగ్ర కార్యాచరణ..
- తగ్గుముఖం పడుతున్న మలేరియా..
- యాదాద్రి జిల్లాలో రెండు కేసులే నమోదు..
- దోమల నివారణపై ప్రత్యేక దృష్టి..
- ఇంటి లోపల కూడా నివారణ మందుల పిచికారి

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

కీటక రహితంగా.. ముఖ్యంగా దోమల వ్యాప్తితో సోకుతున్న మలేరియా వ్యాధిని శాశ్వతంగా నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు సన్నాహాలు చేస్తోంది. దేశవ్యాప్తంగా మలేరియాను పూర్తిస్థాయిలో అరికట్టడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, రాష్ట్రాల సహాయ సహకారాలతో ఆగస్టు నుంచి అమలు చేయనున్నారు. ఈ ప్రణాళికలను ముందుగా మలేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్న ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అమలు చేసి, అక్కడి అనుభవ నివేదికల ఆధారంగా రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో ఆచరించాలని నిర్ణయించారు. కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖ దేశవ్యాప్తంగా 2030 వరకు మలేరియాను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. అయితే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే 2017 వరకే మలేరియాను దేశంలో లేకుండా చేయవచ్చునని కేంద్ర కుటుంబ ఆరోగ్య శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 2017-2022 వరకు ఐదేళ్లలో శాశ్వత నిర్మూలన దిశగా ప్రయత్నాలు ప్రారంభించనుంది. క్షేత్రస్థాయిలో మలేరియా నిర్మూలన చర్యలను వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా మలేరియా వ్యాధి లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా మలేరియా ప్రధాన కారణమైన దోమల వ్యాప్తిని సమర్ధవంతంగా అరికట్టడం ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చని భావించి ఆ దిశగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

తగ్గుముఖం పడుతున్న మలేరియా.. యాదాద్రి జిల్లాలో రెండు కేసులే నమోదు..

వ్యాధుల నిర్మూలన నివేదికల ప్రకారం రాష్ట్రంలో మలేరియా కేసులు చాలా వరకు తగ్గిపోతున్నాయని తెలుస్తోంది. రాష్ట్రంలో మలేరియా వ్యాధి సోకడానికి గల కారణాలపై ప్రజల్లో అవగాహన, దోమల నిర్మూలన చర్యల కారణంగా చాలా తక్కువ సంఖ్యలో మలేరియా కేసులు నమోదవుతున్నాయి. వాటిలో హైదరాబాద్‌తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మలేరియా కేసుల నమోదు చాలా స్వల్ప సంఖ్యలో ఉన్నట్లు జిల్లా మలేరియా అధికారులు అంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2016-17లో కేవలం రెండు మలేరియా కేసులు నమోదయ్యాయి. వీటిలో భువనగిరి మండలం బొల్లేపల్లిలో ఒకటి కాగా.. మోటకొండూరు మండలంలో మరొకటి నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా మే 17 వరకు 679 మలేరియా కేసులే నమోదైనట్లు ఏపీఐ నివేదిక పేర్కొంది. మలేరియా కేసులు నమోదు ఎక్కువగా ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్ జిల్లాలో కొన్ని మండలాల్లోనే ఎక్కువగా ఉన్నట్లుగా గుర్తించారు. అక్కడ మలేరియాను పూర్తిగా నిర్మూలించే సమగ్ర కార్యాచరణను అమలు చేసి.. అనంతరం ఇతర ప్రాంతాల్లో సైతం పూర్తిస్థాయిలో నివారణ చర్యలు తీసుకోనున్నారు.

దోమల నివారణపైనే ప్రత్యేక దృష్టి..

మలేరియా వ్యాధికి ప్రధాన కారణం దోమలు.. అవి మూతలు లేని నీటి నిల్వల్లోనే గుడ్లు పెడుతాయి.. అవి పెరిగి పెద్దవై ఇంటిలోకి ప్రవేశించి మనిషి రక్తం పీల్చి మలేరియాతో పాటు డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు, జికా వంటి వ్యాధులను వ్యాపింపజేస్తాయి. అయితే ఈ వ్యాధులు సోకకుండా అరికట్టాలంటే ముందుగా దోమలు పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.. పుట్టినా అవి కుట్టకుండా చూసుకోవాలి.. అందుకోసం ఇప్పటి వరకు మలేరియా నిర్మూలన కోసం అధికారులు ఆరుబయట ప్రదేశాల్లో నీటి నిల్వలు లేకుండా, మురికికాల్వల్లో దోమలు వ్యాప్తి చెందకుండా నివారణ మందుల పిచికారి, ఫాగింగ్ వంటి చర్యలు తీసుకుంటున్నారు. అయితే ప్రస్తుతం ఆరుబయట ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లోనే దోమల నివారణ చర్యలు తీసుకుంటున్నారు. అయితే మలేరియా వ్యాధిని పూర్తిస్థాయిలో శాశ్వతంగా నిర్మూలించే చర్యల్లో భాగంగా ఇంటిలోపల గదుల్లో కూడా దోమల నివారణ మందులను పిచికారి చేసే కార్యక్రమాలను కొత్తగా చేపట్టనున్నారు.

మలేరియా శాశ్వత నిర్మూలను ఐదేళ్ల ప్రణాళిక

మలేరియాను దేశవ్యాప్తంగా అరికట్టడానికి కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖ చేపడుతున్న కార్యక్రమాన్ని రాష్ట్రంలో 2017-22 వరకు ఐదేళ్ల పాటు అమలు చేసి రాష్ట్రంలో మలేరియాను పూర్తిగా నిర్మూలించాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించడానికి మలేరియా వ్యాధులు సోకిన కేసులు, ప్రాంతాల సరైన లెక్కలను సేకరిస్తున్నారు. వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రస్తుతం వర్షాకాలపు సీజన్‌లో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు.

మలేరియా నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు



జిల్లాలో పూర్తిస్థాయిలో మలేరియా వ్యాధిని నిర్మూలించడానికి ప్రజలు, స్థానిక సంస్థల సహకారంతో కృషి చేస్తున్నాం. జిల్లాలో ఇప్పటి వరకు కేవలం రెండు మలేరియా కేసులే నమోదయ్యాయి. ఈ కేసులు నమోదైన భువనగిరి మండలం బొల్లేపల్లి, మోటకొండూరు మండలంలో మలేరియా నివారణకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాం. దోమల నివారణకు ఫాగింగ్‌తో పాటు మురుగు కాల్వలు శుభ్రం చేయడం, మందుల పిచికారీ వంటి చర్యలు చేపట్టాం. మలేరియా వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా ప్రతి వర్షాకాలపు సీజన్ జూన్ నుంచి సెప్టెంబర్ వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తున్నాం.

- నగేష్, జిల్లా మలేరియా అధికారి

ఏడింటికి మూడే...



భువనగిరి మునిసిపాలిటీ కార్యాలయం

- 100 శాతం జియో ట్యాగింగ్ పూర్తి చేసింది భువనగిరి, కోదాడ, హుజూర్‌నగర్ మునిసిపాలిటీలే...
- మరో రెండు 75 శాతం పైన..
- అట్టడుగున నల్లగొండ
- ఉమ్మడి జిల్లాలో 1,04,031 భవనాలు
- లక్ష్యాన్ని సాధించిన మునిసిపాలిటీలను ప్రశంసించిన ఉన్నతాధికారులు

(భువనగిరి టౌన్)

ఆస్తి పన్ను మదింపులో జరిగిన అవకతవకలను సరిచేస్తూ మునిసిపాలిటీలకు ఆదాయం పెంపు లక్ష్యంగా భవనాలకు జియో ట్యాగింగ్ చేయాలని రాష్ట్ర మునిసిపల్ పరిపాలనా విభాగం నిర్ణయించింది. అయితే లక్ష్యాన్ని ఉమ్మడి జిల్లాలోని 7 మునిసిపాలిటీలో కేవలం మూడు మునిసిపాలిటీలు మాత్రమే సాధించాయి. మిగతా నాలుగు మునిసిపాలిటీలు లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్నాయి. 15 ఆగస్టు నాటికి భువనగిరి, కోదాడ, హుజూర్‌నగర్ మునిసిపాలిటీలు భవనాలకు 100 శాతం జియో ట్యాగింగ్ లక్ష్యాన్ని పూర్తి చేశాయి. లక్ష్య సాధనలో నల్లగొండ మునిసిపాలిటీ అట్టడుగున ఉంది.

ఉమ్మడి జిల్లా లక్ష్యం 1,04,031 భవనాలు...

జూన్ 2వ వారంలో ప్రారంభమైన జియో ట్యాగింగ్ వాస్తవానికి జూలై 15 నాటికి పూర్తి కావాల్సి ఉంది. కానీ పలు కారణాలతో ఆలస్యమైంది. జియో ట్యాగింగ్ పర్యవేక్షణకు మునిసిపాలిటీ వారీగా నియమితులైన ప్రత్యేక అధికారులు శ్రద్ధ చూపినప్పటికీ సకాలంలో పనులు పూర్తి కాలేదు. ఉమ్మడి జిల్లాలోని ఏడు మునిసిపాలిటీల్లో 1,04,031 భవనాలకు జియో ట్యాగింగ్ పూర్తి చేయాల్సి ఉంది. కానీ నేటి వరకు మూడు మునిసిపాలిటీలు మాత్రమే 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేయగా మిగతా నాలుగు మునిసిపాలిటీలు ఇంకా వెనుకంజలోనే ఉన్నాయి. లక్ష్యం సాధించిన మునిసిపాలిటీలను ఉన్నతాధికారులు ప్రశంసించారు. అలాగే లక్ష్య సాధనలో వెనుకబడిన మునిసిపాలిటీలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ త్వరలో జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.

మునిసిపాలిటీ వారీగా ..

మునిసిపాలిటీ	భవనాలు	శాతం
భువనగిరి	11,469	100
హుజూర్‌నగర్	6407	100
కోదాడ	10,946	100
దేవరకొండ	6150	90 పైబడి
సూర్యాపేట	18,095	75 పైబడి
మిర్యాలగూడ	21,740	50 పైబడి
నల్లగొండ	29,234	50 లోపు



భువనగిరి పట్టణం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.

మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆంధ్రజ్యోతి
andhrajyothisnpur
@gmail.com
9 చౌటుప్పల్
యాదాద్రి భువనగిరి ● గురువారం 17 ఆగస్టు 2017
చౌటుప్పల్ ● సంస్థాన్‌నారాయణపురం ● రామన్నపేట ● వలిగొండ ● భూదాన్‌పోచంపల్లి

విద్యుత్ వినియోగదారులపై భారం: హన్మూబాయి

చౌటుప్పల్ టౌన్: నిర్దిష్ట గడువులోగా గృహాల విద్యుత్ మీటర్ రీడింగ్ నమోదు చేయనందున విద్యుత్ వినియోగదారులపై అ ధికభారం పడుతోందని చౌటుప్పల్ మండల టీడీపీ అధ్యక్షుడు ఎండి. హన్మూబాయి అన్నారు. చౌటుప్పలో బుధవారం విలేకరుల తో మాట్లాడారు. 30 రోజులకు నమోదు చేయవల్సిన మీటర్ రీడింగ్ ను 40 రోజులవరకు నమోదు చేస్తుండడంతో వినియోగదారులకు అధిక భారం పడుతోందన్నారు. కటాఫ్ రీడింగ్‌పై ఒక్క యూనిట్ పెరిగినా బిల్లులో ఎక్కువ తేడా వస్తుందని, దీంతో వినియోగదారులు నష్టపోవాల్సి వస్తుందన్నార

వైభవంగా మహాచండీ యాగం


దేవాలయంలో యాగం నిర్వహిస్తున్న దృశ్యం

రామన్న పేట: మండలంలోని మునిపంపుల గ్రామంలోనూతన నిర్మించిన శ్రీ ఉమా మహేశ్వర స్వామి ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో భాగంగా బుధవారం మహాచండీ యాగాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యాధివాసం, పుష్పాధివాసం, సర్వదేవతా మూల మంత్రం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 200 మంది మహిళలతో లలిత సహస్రనామ, కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. జోరుగా వాన కురుస్తున్నా ఎంతో ఉత్సాహంగా దేవతా విగ్రహాలకు అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన వందలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు గ్రామంలో కోలాట ప్రదర్శన నిర్వహించారు. అనంతరం దంగల్ సినిమాను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్తలు గుమ్మి రాంరెడ్డి, సరళ మాట్లాడుతూ గురువారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ, విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ, శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవిరెడ్డి సావిత్రమ్మ, వీరేందర్‌రెడ్డి, పద్మ, వెంగల్‌రెడ్డి, నర్మద, వీరారెడ్డి, నిరంజని, గ్రామ సర్పంచ్ కూనూరు రాములమ్మ రవికుమార్, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశ్వరాచారి, ఉప సర్పంచ్ యాదాసుయాదయ్య, కట్ట యాదయ్య, ప్రభాకర చారి, పద్మారెడ్డి, పాండురెడ్డి, జానకిరాములు, లక్ష్మారెడ్డి, అశోక్‌రెడ్డి, విశ్వప్రసాద్ పాల్గొన్నారు.


దేవతామూర్తులకు అభిషేకం చేస్తున్న భక్తులు

స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ


ఆర్థికసాయం అందిస్తున్న బాలసుబ్రహ్మణ్యం

భూదాన్‌పోచంపల్లి: కేవీటీ స్పోర్ట్స్ క్లబ్ సిల్వర్‌జూబ్లీ, కర్నాటి వెంకటేషం గోల్డెన్ జూబ్లీ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రి కొనుగోలు కోసం క్లబ్ అధ్యక్షుడు కేవీటీ బాలసుబ్రమణ్యం రూ.10 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నాటి హరిప్రసాద్ తాత కర్నాటి రామస్వామి జ్ఞాపకార్థం ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీటీ అధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం ఏలె ఉమాశంకర్, కర్నాటి నర్సింహ, ఓంప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయులు భారతీదేవి, స్వరూపారాణి పాల్గొన్నారు.

'జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి'

సంస్థాన్‌నారాయణపురం: మండల కేంద్రంలో ఈ నెల 17న జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్ మేళా ఏర్పాట్లను బుధవారం డీఆర్‌డీవో వెంకట్రావు పరిశీలించారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే జాబ్‌మేళా కోసం జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. జాబ్ మేళాకు వచ్చే పరిశ్రమలు, కంపెనీలకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఎక్కడెక్కడ వేటిని ఏర్పాటు చేయాలన్నదాని పై సంబంధిత అధికారులతో ఆయన చర్చించారు. జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగ యువతీయువకులకు సైతం ఎలాంటి ఇబ్బందలు జరగకుండ అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాలో చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రాంత నిరుద్యోగ యువతీయువకులు అధిక సంఖ్యలోపాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ సురేష్ చంద్రారెడ్డి, ఈజీఎంఎన్ డైరెక్టర్ మధుకర్‌బాబు, ఎంపీడీవో సరస్వతి, ఏపీఎం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి: తపాలా ఉద్యోగులు


సంస్థాన్‌నారాయణపురంలో సమ్మెలో తపాలా ఉద్యోగులు

సంస్థాన్‌నారాయణపురం: ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహ జీడీఎస్ కమిటీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ తపాలా ఉద్యోగులు బుధవారం మండల కేంద్రంలో తపాలా కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించారు. జీడీఎస్‌కు 8 గంటల పనిని కల్పించి సివిల్ సర్వెంట్ హోదాను కల్పించాలని, ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపాల్ బెంచ్, మద్రాస్ క్యాట్ బెంచ్ తీర్పు ప్రకారం జీడీఎస్‌లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, టార్గెట్‌ల పేరుతో జీడీఎస్‌లను వేధించడం నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ ల్లెం రామస్వామి, మామిళ్ల గోపాల్‌రెడ్డి, గంట కృష్ణారెడ్డి, కురిమిద్ద నాగరాజు, సత్యనారాయణ, చిరంజీవి, శ్రీపతి నర్సింహారెడ్డి, సప్పిడి వెంకట్‌రెడ్డి,పాండు నాయక్, బూస వెంకటేశ్వర్లు, కృష్ణ స్వామి, పాపిరెడ్డి, పరమేష్, స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సమ్మెకు వివిధ రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి.

చౌటుప్పల్ టౌన్: కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఉపతపాలా కార్యాలయం ఎదుట గ్రామీణ డాక్ సేవక్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యవైఖరిని తీవ్రంగా నిరసించారు. ఈ సమ్మెలో యూనియన్ సభ్యులు నరసింహాచార్యులు, రాజేష్, మసూద్ షరీప్, యాదగిరి, మురళి, బీకోజీ, బార్గవి, భవానీ, చంద్రయ్య, బీమన్న, షబ్బీర్, హనుమంతులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం (ఏఐజీడీఎస్‌యూ) పిలుపు మేరకు నిరవధిక దేశవ్యాప్తంగా సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం ముందు ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెలో ఉద్యోగులనాయకులు టి.భిక్షపతి, జి.శ్రీకాంత్, కె.కుమార్, వై.యాదగిరి, ఎం.భాను, బి.నర్సింహ, కె.లక్ష్మణ్, జె.జనార్దన్, వి.యాదయ్య, ఎస్.లక్ష్మయ్య, వై.సీతారాములు, కె.సత్తిరెడ్డిలు పాల్గొన్నారు.

తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి: వైద్యాధికారి

భూదాన్‌పోచంపల్లి: చిన్నారులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ ను తప్పనిసరిగా వేయించాలని మండల వైద్యాధికారిని డాక్టర్ విమలాదేవి కోరారు. మండల కేంద్రంలోని ఆరోగ్యకేంద్రంలో బుధవారం విద్యార్థులచేత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15 ఏళ్ల లోపు పిల్లలకు సోకే వ్యాధుల్లో తట్టు, రుబెల్లా ప్రాణాంతకరమైనదని, దీని నివారణకు ప్రపంచవ్యాప్తంగా ఒకే సూది మందు వ్యాక్సిన్‌ను కనిపెట్టారని అన్నారు. ఈ వ్యాక్సిన్‌ను ప్రపంచ వ్యాప్తంగా 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 23 వరకు పిల్లలకు వ్యాక్సిన్ వేస్తామన్నారు. భూదాన్‌పోచంపల్లి మండల వ్యాప్తంగా 9923 మందికి వ్యాక్సిన్ అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండలంలో అందుబాటులో ఉన్న 15 మంది ఆరోగ్య కార్యకర్తలు, ముగ్గురుసూపర్‌వైజర్లు, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది ద్వారా ఏర్పాట్లు చేశామన్నారు. వ్యాక్సిన్ వేసే సమయాన చిన్నారుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పక్కనే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మ, శ్యామల, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ్‌బాబు, జానకి, సుమతి, అనూరాధ, ఆశాకార్యకర్తలు కళమ్మ, సువర్ణ, వజ్రమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట మండలాల వినియోగదారులు ఈ నెల 15 నుంచి 16 వరకు బుకింగ్ చేసుకున్న వారికి గురువారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారు.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి - జయ జానకి నాయక

శ్రీనివాస - ఫిదా

భూదాన్‌పోచంపల్లి

సాయిరాం : నేనే రాజు నేనే మంత్రి

● నేడు మత్స్యగిరి గుట్టపై శివాలయానికి భూమి పూజ

వలిగొండ: మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్టపై శివాలయ నిర్మాణానికి గురువారం భూమిపూజ నిర్వహించనున్నట్లు మత్స్యగిరి దేవస్థాన ఛైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ భూమి పూజకు భువనగిరి ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిలు హాజరు కానున్నట్లు తెలిపారు.

● ఎల్‌ఎంవీ అసోసియేషన్ అధ్యక్షుడిగా శంకర్

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ లైట్ మోటారు వెహికల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తూర్పాటి శంకర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కట్కూరి కిరణ్, సయ్యద్ నిస్సార్, కటికం అంజయ్య, కార్యదర్శిగా శ్రీశైలం గౌడ్, కోశాధికారిగా బల్గూరి యాదయ్య, సలహాదారులుగా ముత్యాలు, సత్యం, గౌరవ అధ్యక్షుడిగా బి. వెంకటేశం గౌడ్ లు ఎన్నికయ్యారు.

● మోడల్‌లో ఇంగ్లీష్ బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

వలిగొండ: మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలోని మోడల్ స్కూల్‌లో 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ బోధించుటకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి.రాము తెలిపారు. ఎంఏ ఇంగ్లీష్, బీఏ ఇంగ్లీష్, బీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులు తమ బయోడేటా, జీరాక్స్ కాపీలను ఈ నెల 22 వ తేదీ లోగా లోగా పాఠశాల కార్యాలయంలో అందజేయాలన్నారు.

● చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సత్యం



చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పల్చం సత్యంనే ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు చింతల వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పట్టణంలో కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు.

● విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

వలిగొండ: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికారంలో లేనప్పుడు కేసీఆర్ ప్రభుత్వమే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని పలుమార్లు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రస్తుతం ఆఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాచకొండ కృష్ణ, జి ల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య గౌడ్‌లు పాల్గొన్నారు.

● వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ టౌన్: మీజిల్స్, రూబెల్లా వ్యాధి నివారణ వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అవ్వారి శ్రీనివాస్ ప్రసాద్ కోరారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని బంగారిగడ్డ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ వ్యాధులకు సంబంధించిన అవగాహన కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మొగుదాల రమేష్ గౌడ్, దాచేపల్లి ప్రకాష్ గుప్తా పాల్గొన్నారు.

● నియోజకవర్గ బీజేపీకో-కన్వీనర్‌గా శంకరయ్య

రామన్న పేట: నకిరేకల్ నియోజకవర్గ బీజేపీ కో-కన్వీనర్‌గా రామన్నపేటకు చెందిన సీనియర్ నాయకుడు మామిళ్లపల్లి శంకరయ్యను నియమించారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాం సుందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ హ్యాండ్లూం బోర్డు సభ్యులు కర్నాటి ధనుంజయ, పోతంశెట్టి రవీందర్, నర్ల నర్సింగరావు, కె. వెంకటేశ్వర చారి, కొమ్ము యాదయ్య, ఎన్. మొగులయ్య, కట్కూరి భిక్షపతి, గర్దాసు సురేష్, గుర్కు సైదులు పాల్గొన్నారు.

● రజక యువజన సంఘం అధ్యక్షుడిగా ప్రభాకర్


ప్రభాకర్

భూదాన్‌పోచంపల్లి: మండల రజక యువజన సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామచర్ల ప్రభాకర్, ప్రధానకార్యదర్శిగా సైదుగాని స్వామి, ఉపాధ్యక్షుడిగా సైదుగాని అనిల్, కోశాధికారిగా రామచర్ల పాండు, సహాయకార్యదర్శిగా చేరాల ప్రేమ్‌కుమార్, సాంస్కృతిక కార్యదర్శిగా ఇబ్రహీంపట్నం వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా మరో 12 మందిని ఎన్నుకున్నారు.

లాభసాటి బంగారు తీగ

ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు స్వల్పకాలిక నీటి వనరులైన చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌ల్లో కొంతమేర నీరు చేరింది. కేవలం 5-6 నెలల కాలం మాత్రమే నీరు నిల్వ ఉండే అవకాశముంది. ఇలాంటి వనరుల్లో చేపల పెంపకం చేపట్టి ఉపాధి పొందవచ్చు. ఇతర జాతి చేపలు కంటే కామన్ కార్ప్‌గా పిలవబడే బంగారు తీగ రకం చేప చాలా అనుకూలమైనది. ఈ చేపల పెంపకం ద్వారా తక్కువకాలంలో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం మత్స్య శాస్త్రవేత్త వీరాంజనేయులు చెబుతున్నారు. బంగారు తీగ చేపల ఉత్పత్తి, పెంపకంపై ఆయన సూచనలు.. బంగారు తీగ శాస్త్రీయ నామం 'సిప్రినస్ కార్పియో' ఇది ఆసియాకు చెందింది.

- త్రిపురారం





పెంపకానికి అనుకూలం

- ఇది చేప ధృడంగా ఉండి ప్రతికూల వాతావరణ పరిస్థితులను కూడా తట్టుకుంటుంది.
- అత్యధికంగా వ్యాధి నిరోధక శక్తి కలది..
- ఇది ఇతర జాతి చేపలతో కలిసి పోలికల్చర్‌లో పెంపకం చేపట్టవచ్చు.
- ఇది నీటి అడుగున నివసిస్తూ అన్నిరకాల ఆహారాన్ని తీసుకుని వేగంగా పెరిగే రకం
- వివిధ రకాలైన వాతావరణంలో పెరుగుతుంది.
- ఎలాంటి హార్మోన్ ఇంజెక్షన్ లేకుండానే సహజ సిద్ధంగా బ్రీడింగ్ జరపగలుగుతుంది.
- సహజ ఆహారమునే కాకుండా కృత్రిమ ఆహారాన్ని కూడా తీసుకుంటుంది.
- లోతు తక్కువగా ఉండే కలుపు మొక్కలతో ఉండే చిన్న నీటి వనరుల్లో కూడా పెరుగుతుంది.
- బంగారు తీగ చేపలను ఎలాంటి సాంకేతిక నైపుణ్యం లేకుండానే గ్రామీణ మత్స్యకారులు పిల్లలను ఉత్పత్తి చేయవచ్చు.

ఆడ, మగచేపలను గుర్తించడం

వీటిని అతి సులువుగా గుర్తించవచ్చు. పక్వానికి వచ్చిన ఆడ చేప పొట్ట పెద్దదిగా గుండ్రంగా ఉబ్బి మృదువుగా ఉంటుంది. జననాంగం కొద్దిగా పొడుచుకుని వచ్చి ఉంటుంది. మగ చేపలు సన్నగా ఉండి ఉదర వాజము, రెక్కలు గరుకుగా ఉంటాయి. వీటి పొట్టను నొక్కితే పాల వంటి ద్రవము స్రవిస్తుంది.



రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్త వీరాంజనేయులు

బ్రీడింగ్ సీజన్

బంగారు తీగ సంవత్సరం పొడవునా కనీసం రెండు సార్లు డిసెంబర్ నుంచి మార్చి వర్షాకాలపు (జూన్-జూలై)లో సంతానోత్పత్తి జరుపుతుంది.

బ్రీడింగ్ విధానం

- వేర్వేరుగా పెంపకం జరిగిన ఆడ, మగ తల్లి చేపలను 1:2లేదా 1:3 నిష్పత్తిలో ముందుగా సిద్ధం చేసుకున్న చెరువు లేదా లేదా సిమెంట్ కుండీలోనికి సాయంత్రం సమయంలో వదులుకోవాలి.
- బంగారు తీగ గుడ్లు జిగురుగా ఉండి ఏదైనా ఆధారానికి అంటుకునే రకం కలవి. అందువల్ల తల్లి చేపలను (బ్రూడర్స్) వేసిన చెరువులు, కుండీలు లేదా హాపాలలో బుడగతామర, హైడ్రిల్లా వంటి నీటి కలుపు మొక్కలను వేసుకోవాలి.
- నీటి మొక్కలు అందుబాటులో లేనపుడు శుభ్రపరిచిన కొబ్బరి పీచు లేదా కృత్రిమంగా ప్లాస్టిక్‌తో తయారు చేసిన దారపు పోగులను వాడుకోవచ్చు.
- మంచి పరిక్వత కలిగిన తల్లి చేపలు అవి వదిలిన 6-10గంటల్లో బ్రీడింగ్ జరుపుతాయి. సాధారణంగా వర్షాకాలంలో చిరుజల్లులు కొద్దిపాటి ఉష్ణోగ్రత మార్పు, కొత్తనీరు రావడం వంటి సమయంలో తల్లి చేపలు ప్రేరేపించబడి త్వరగా సంతానోత్పత్తి జరుపుతాయి.
- తల్లి చేపలను ముందుగా ఆడ చేపలు గుడ్లను నీటిలోకి విడుదల చేస్తాయి. వెంటనే మగచేపలు బీజ కణాలను వదులుట వల్ల గుడ్లు ఫలదీకరణ చెందు తాయి. గుడ్లు విడుదలైన వెంటనే నీటి మొక్కల వేర్లను అంటుకుంటాయి.

- ఫలదీకరము చెందిన గుడ్లను మనం తేలికగా గుర్తించ వచ్చు. ఇవి పసుపు రంగులో పారదర్శకంగా 1-2మి.మీ. సైజులో ఉంటాయి.
- కలుపు మొక్కల వేర్లకు అంటుకున్న గుడ్లను పొదిగించ డానికి కలుపు మొక్కను గుడ్లతోపాటు వేరొక హపాలోనికి మార్చుకోవలెను.
- సాధారణంగా కిలో కలుపు మొక్కలు 50వేల లక్ష వరకు గుడ్లను కలిగి ఉంటాయి.
- వాతావరణం ఉష్ణోగ్రతలను అనుసరించి చేప పిల్లలు విడుదల కావడం జరుగుతుంది.
- గుడ్ల నుంచి పొదగదగిన విడుదలైన చేప పిల్లలను చాలా చిన్న విగా4-6మి.మీ పొడవు కలిగి పొట్ట అడుగు భాగంలో సొనను కలిగి ఉంటుంది.
- ఈ సొన రెండు రోజుల్లో పూర్తిగా వినియోగించబడి 6-7 మి.మీ పొడవు కలిగి హపాల్లో చురుకుగా కదులుతుంటాయి. ఈ స్థితినుంచి అవి బయటకు ఆహారంగా తీసుకో గలుగుతాయి.
- ఈ దశలో హపాలోని నీటి మొక్కలను జాగ్రత్తగా తీసి చేప పిల్లలను సేకరించుకోవాలి.



తల్లి చేపల ఎంపిక, పోషణ

ఆరోగ్యవంతంగా మంచి బరువు, వయస్సు కలిగిన చేపలను తల్లి చేపలుగా ఎంపిక చేసుకోవాలి. ఆడ చేపలు కిలో లేదా అంత కంటే ఎక్కువ బరువు కలవు. మగ చేపలను 600- 800 గ్రా. బరువు కలిగి తల్లి చేపలుగా ఎంపిక చేసుకోవాలి. బ్రీ డింగ్‌కు ముందుగా ఆడ, మగ తల్లి చేపలను వేర్వేరుగా ఉంచి నాణ్యమైన మేతను అందించాలి. బ్రీడింగ్ చేయదలచిన తల్లి చేపలను మంచి నాణ్యమైన మేత, నూనె తీసిన తవుడు, తక్కువ కొవ్వు కలిగిన మేతను శరీర బరువులో 2-3శాతం అందిస్తే ఆరోగ్యవంతమైన నాణ్య మైన విత్తనం పొందవచ్చు.

వృత్తులు కూలే.. ఉపాధి పోయే..

రాష్ట్రంలో కుల వృత్తులను నమ్ముకుని పూట గడుపు కుంటున్న వారెందరో... రజక, కుమ్మరి, కమ్మరి, కంసాలి, వడ్రంగి, ఎరుకల, మంగలి వృత్తులు రోజురోజుకు కనుమరుగయ్యే పరిస్థితి దాపురించింది. సమాజంలో సగ భాగమున్న వృత్తిదార్లు కూటికోసం కష్టాలు పడుతూనే ఉన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారి బతుకు తీరు మారడం లేదు. సాంకేతిక పరిజ్ఞానంతో కులవృత్తులు దినదిన గండంగా మారాయి. రెక్కాడితే గాని డొక్కాడని చేతి వృత్తిదార్లు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పోటీపడలేక అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారు. కులవృత్తిపై ఆధారపడే వారికి పెద్దగా ఆస్తులు లేకపోవడంతో తమ వృత్తి నేటి సాంకేతిక యుగంలో పనికిరాకుండా పోతుంది. దీంతో రోజు వారి కూలీలుగా బతుకు వెళ్లదీస్తున్నారు.

- చివ్వెంల



ప్రభుత్వాలు ఆయా కార్పొరేషన్ల ద్వారా కుల వృత్తిదారులకు రుణాలు మంజూరు చేస్తున్నా... అవి నిజమైన నిరుపేద వృత్తిదారులకు అందకపోవడంతో తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. పెరుగుతున్న ధరలక నుగుణంగా చేసే పనికి తగిన ఫలితం లభించడం లేదు. దీంతో వృత్తిని వదిలి కూలీలుగా మారుతున్నారు.

శ్రమకు తగిన ఫలితం లేదు

స్వర్ణకారులకు స్వర్ణయుగాన్ని రూపొందించిన గొప్ప చరిత్ర ఉంది. అలాంటి స్వర్ణకారులకు నేటికీ శ్రమకు తగిన ఫలితం లభించడం లేదు. గతంలో ఉదయం నుంచి రాత్రి వరకు ఒకేచోట కూర్చొని సూక్ష్మ వస్తువులతో ఆభరణాలను తయారు చేసే వారు. దీంతో వచ్చే ఆదాయంతోనే తమ కుటుంబాలను పోషించుకునేవారు. కానీ నేడు రెడీమేడ్ వస్తువులు, బంగారు దుకాణాలు రావడంతో కులవృత్తులు కూలిపోతున్నాయి. తక్కువ ధరకే రెడీమేడ్ వస్తువులు దొరుకుతుండడంతో ప్రజలు ఎక్కువగా వీటిని కొనుగోలు చేస్తున్నారు.

కనుమరుగవుతున్న క్షౌర వృత్తి

తాతల కాలం నుంచి నేటి వరకు మంగలి వృత్తిదారులు శుభకార్యాలు, వివాహాలకు, పండుగ మొదలు నుంచి పూర్త య్యే వరకు సాంప్రదాయానికి సంబంధించిన పనులు మంగలివారే పూర్తి చేసేవారు. నేడు ఈ వృత్తి క్షౌరం, కటింగ్ వరకు మాత్రమే పరిమితమైంది. నూతన హెయిర్ స్టైల్స్ వెలుస్తుండడంతో గ్రామాల్లో ఈ క్షౌర వృత్తిదారుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది.

వడ్డెర బతుకులు భారం

మారుతున్న కాలానికనుగుణంగా గుట్టలు, బండలు చివరికి కంకరను యంత్రాల ద్వారా చేయడంతో బండలు కొట్టే వృత్తిదారులు వృత్తిని మానుకుని రోజువారీ కూలీలుగా మారుతున్నారు. గతంలో వడ్డెర అంటే ఇంజనీర్‌తో సమానంగా చూసేవారు. నేడు ఆ పరిస్థితి లేకపోవడంతో సామాన్య కూలీలుగా రోజువారీ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.

మారిన కుమ్మరి కాలం

గ్రామాల్లో పండుగలు, శుభకార్యాలు, ఇతర కార్యాలకు కుమ్మరి చేసే కుండలను వాడే వారు. వాటి స్థానంలో ఫ్రిజ్‌లు, కూలర్లు ఇతర వస్తువులు రావడంతో కుమ్మరి వారు తయారు చేసిన వస్తువులు బట్టికే పరిమితమవుతున్నాయి.

కనుమరుగవుతున్న ఎరుకల వృత్తి

గతంలో ఎరుకల కులస్తులు బుట్టలు అల్లుకుంటూ గ్రామాల్లో కలియ తిరుగుతూ జీవనం సాగించే వారు. నేడు ప్లాస్టిక్ రూపం లో వివిధ రకాల బుట్టలు, తడకలు రావడంతో వీరి వృత్తి అగమ్యగోచరంగా మారింది.

నామమాత్రంగా రజక వృత్తి

రజకులు (చాకలి) వృత్తిదారులు గతంలో భూ స్వాములు, రైతులు బట్టలు ఉతికి జీవనం కొనసాగించేవారు. నేటి ఫ్యాషన్ యుగంలో వారి తరాలు వాషింగ్ మిషన్ల వాడకంతో నామమాత్రంగానే ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు.

కులవృత్తులను ఆదుకోవాలి



ప్రభుత్వం కులవృత్తులను ఆదుకోవాలి. ప్రస్తుతం కులవృత్తులు మాయమయ్యాయి. గతంలో మేము కుండలు తయారు చేసి విక్రయించేవాళ్లం. రెడీమేడ్ పరికరాలు రావడంతో మా వృత్తి కనుమరుగైంది.

- సిలువేరు రమేష్, కుమ్మరి

ల్యాప్‌టాప్ చల్లచల్లగా

- ల్యాప్‌టాప్‌ల వేడి తగ్గించేందుకు కూలింగ్ ప్యాడ్స్
- అందుబాటు ధరల్లో పలు రకాల కూలింగ్ ప్యాడ్స్



బీబీనగర్ : ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, సేల్స్ ప్రతినిధులతోపాటు అన్ని వర్గాల వారు ల్యాప్‌టాప్‌లను వినియోగిస్తున్నారు. వీటిని ఎక్కువగా ఉపయోగించే సందర్భాల్లో అవి ఓవర్‌హీట్ అయిపోవడం (హ్యాంగ్) చెడిపోవడం వంటివి జరుగుతుంటాయి. ల్యాప్‌టాప్ నుంచి వచ్చే వేడిని తగ్గించి పాడవకుండా ఉండేందుకు మార్కెట్‌లో రకరకాల కూలింగ్ ప్యాడ్స్ అందుబాటులో ఉన్నాయి. వాటి ఎంపికలోనే కొన్ని జాగ్రత్తలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ల్యాప్‌టాప్ లోపలిభా గంలో వేడిని బయటకు పంపే ఫ్యాన్లు ఉండే ప్రదేశం ల్యాప్‌టాప్‌లు వాడే విధానం బట్టి కూలింగ్ ప్యాడ్స్ రకాలను ఎంపిక చేసుకోవాలి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ల్యాప్‌టాప్ కూలింగ్ ప్యాడ్‌ల వినియోగంపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం...

కూలింగ్ ప్యాడ్స్‌లో రకాలు

కూలింగ్ ప్యాడ్స్‌లో ప్రధానంగా మూడు రకాలు ఉంటాయి. యాక్టివ్ కూలింగ్, పాజిటివ్ కూలింగ్, మల్టిసార్ఫేస్ ప్యాడ్స్ నుంచి మన ల్యాప్‌టాప్‌కు అనువైంది. ఏదో ఎంపిక చేసుకో వాలి. యాక్టివ్ కూలింగ్ ప్యాడ్స్‌లో నాలుగు నుంచి ఆరు వరకు బుల్లి ఫ్యాన్లు ఉంటాయి. ఇవి ల్యాప్‌టాప్ కింది భాగం నుంచి వేడిని బయటకు పంపు తాయి. అదే ఫ్యాన్లనుంచి చల్లటి గాలిని ల్యాప్‌టాప్ అడుగు భాగానికి బ్లో చేసే విధానం కూడా ఇందులో ఉంటుంది. పాజిటివ్ కూలింగ్ ప్యాడ్స్‌లో ఫ్యాన్లు ఉండవు కానీ, అందులో ఉండే ఆర్గానిక్ సాల్ట్ వేడిని పీల్చుకుని గార్జెట్ చల్లగా ఉండేలా చేస్తుంది. మల్టిసార్ఫేస్ విధానంలో వాడే ప్యాడ్ అదనపు స్టాండ్ మాదిరిగా కింది వైపు పక్కలనుంచి కూడా చల్లగా గాలిని పంపి వేడిని తగ్గిస్తుంది. అయితే ప్రస్తుతం మొదటి రకం కూలింగ్ ఫ్యాన్ల వాడకమే తక్కువగా ఉంది. వీటిలోని ఫ్యాన్లు యూ ఎస్‌బీ పోర్టు ద్వారా కరెంటు తీసుకుని తిరుగుతూ ల్యాప్‌టాప్ వేడిని తగ్గిస్తాయి. యాక్టివ్ రకం ప్యాడ్ల ధరలు రూ.500నుంచి 1200వరకు అందుబాటులో ఉన్నాయి.



శరీరానికి సమయపాలన..!

- ఒక్కో సమయంలో ఒక్కో జీవక్రియ
- ఆ సమయంలో విరుద్ధ పనులతో ఇబ్బందులు
- గుండె, కాలేయం, ఊపిరితిత్తులు సమర్ధతతోనే ఆరోగ్యం

"మానవ శరీరం కణజాల నిర్మితం. 24గంటలు పనిచేసే యంత్రమిది. ఒక్కో సమయంలో ఒక్కో అవయవం చురుగ్గా పనిచేస్తుంది. శరీరం జీవక్రియలకు నిర్దిష్టంగా ఒక సమయం అంటూ కేటాయిస్తుంది. ఆ సమయాల్లో ఆ అవయవాలు చురుగ్గా వాటి పనులు చేసుకుంటాయి. ఒక అవయవం చురుగ్గా ఉన్న సమయంలో మనం దానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ.. ఉంటే ఆయా భాగాలపై తీవ్ర ఒత్తిడి పెరుగుతుంది. దీంతో అనారోగ్యం బారినపడే అవకాశాలు ఉంటాయి. అందుకే శరీరంలో ఏ అవయవం ఏ సమయంలో ఏ పని చేస్తుందనే దానిపై ప్రత్యేక కథనం..

- భూదాన్‌పోచంపల్లి

ఉదయం 5 నుంచి 7 మధ్యలో..



ఈ సమయంలో పెద్దపేగు చురుగ్గా ఉంటుంది. శరీరంలోని మలినాలు, వ్యర్థాలను బయటకు పంపే పనిలో ఉంటుంది. ఈ సమయంలో ఎంత వీలైతే అంత ఎక్కువ నీటిని తాగాలి. వాకింగ్, రన్నింగ్ వంటి వ్యాయామాలు చేయాలి. కాఫీ, టీలకు దూరంగా ఉండాలి.

ఉదయం 7 నుంచి 9మధ్యలో..



ప్రొటీన్లు తక్కువ పిండి పదార్థాలు కలిగిన ఆహారం. ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన ఆహారం తీసుకునేందుకు ఇది మంచి సమయం. పండ్లను ఈ సమయంలో అల్పాహారంగా తీసుకుంటే మరింత మేలు. దీంతో శరీరానికి కావాల్సిన పోషకాలు అధికంగా అందుతాయి.

ఉదయం 9నుంచి 11 మధ్యలో..



ఈ సమయంలో ప్లీహం ఉత్తేజంగా ఉంటుంది. శరీరంలో జరిగే జీవక్రియలను గాడిలో పెడుతుంది. ఉద యం తీసుకున్న అల్పాహారం నుంచి పోషకాలను శరీరం గ్రహించేలా చేస్తుంది.

ఉదయం 11నుంచి మధ్యాహ్నం 1 మధ్యలో..

ఈ సమయంలో గుండె ఉత్తేజంగా పనిచే స్తుంది. శరీర భాగాల్లోకి రక్తం వేగంగా సరఫరా అవుతుంది. దీంతో శరీర కణాలకు తగినంత శక్తి అందుతుంది. మానవుడు ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపేందుకు ఇది దోహదం చేస్తుంది.

మధ్యాహ్నం 1గంట నుంచి 3మధ్యలో..



ఈ సమయంలో చిన్న పేగులు అలర్ట్‌గా ఉంటాయి. ఇవి బాగా పనిచేస్తాయి. మనం తిన్న అల్పాహారం మధ్యాహ్న భోజనం జీవక్రియలను ముగించేందుకు దోహదం చేస్తాయి.

మధ్యాహ్నం 3గంట నుంచి



ఈ సమయంలో మూత్రాశయం ఉత్సాహంగా పనిచేస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతుంది. ఈ సమయంలో నీరు ఎక్కువగా తాగకూడదు. నీరు అధికంగా తాగితే దీనిపై భారం పడుతుంది.

సాయంత్రం 5నుంచి 7వరకు



ఈ వేళలో కిడ్నీలు చురుగ్గా పనిచేస్తుంటాయి. రక్తాన్ని వడపోయడం, వ్యర్థాలను మూత్రాశయంలోకి పంపడం వంటి ప్రక్రియ వేగంగా జరుగుతుంది.

రాత్రి 7నుంచి 9గం.. వరకు



ఈ సమయంలో పెరికార్డియం ఉత్తేజంగా ఉంటుంది. రాత్రిభోజనాన్ని ఈ సమయంలోనే ముగించాలి. ప్ర త్యుత్పత్తి అవయవాలను పెరికార్డియం ఈ సమయంలో శక్తివంతంగా పనిచేసేలా చేస్తుంది.

రాత్రి 9నుంచి 11గం..ల మధ్యలో..



ఈ వేళలో అసలు భోజనం చేయకూడదు. థైరాయిడ్, అడ్రినల్ గ్రంథులు ఈ సమయంలో బాగా పనిచేస్తాయి. ఇవి శరీర మెటబాలిజం ప్రక్రియ చురుగ్గా సాగేలా చేస్తుంది. శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించి కణాలకు శక్తిని అందేలా చేస్తుంది.

రాత్రి 11నుంచి 1గం..ల మధ్యలో..

ఈ సమయంలో మూత్రాశయం యాక్టివ్‌గా ఉంటుంది. గాలిస్టోన్స్ వంటివి ఉన్న వారికి ఈ సమయంలో సాధారణంగా, అధికంగా నొప్పి వస్తుంది. దీనిని గుర్తించి వైద్యుల వద్దకు వెళ్లడం మంచిది.



అర్ధరాత్రి 1 నుంచి 3గం.. మధ్యలో..



ఈ సమయంలో కాలేయం చురుగ్గా పనిచేస్తుంది. ఈ వ్యవధిలో మేల్కొని ఉంటే లివర్ పనితనం దెబ్బతింటుంది. నిద్రపోకుండా మేల్కొని ఉంటే కాలేయం సరిగ్గా పనిచేయదు. వ్యర్థాలను బయటకు పంపదు. ఇదే జరిగితే ఎన్నోవ్యాధులు చుట్టుముడతాయి.

తెల్లవారుజామున 3నుంచి 5వరకు



ఊపిరితిత్తులు యాక్టివ్‌గా ఉంటాయి. ఈ సమయంలో దగ్గు వచ్చిందంటే ఊపిరితిత్తులు విష పదార్థాలను బయటకు పంపుతున్నాయని అర్థం చేసుకోవాలి. దురలవాట్లు ఉన్నవారు వాటిని మానుకోవాలని ఇదో హెచ్చరిక గానూ ఉంటుంది.



'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపిచంద్ బి) వీరేన్ రస్కిన్హ
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా

2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే

3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఊహూరు కెన్యాట్ట బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్ట డి) మవాయి కిబాకి

4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13

5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహాలని డి) అదూర్ గోపాలకృష్ణన్

6. 2017లో లండన్ వేదికగా జరిగిన 'ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్' జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవిందర్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్

7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9

8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ

9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే 'ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపై)' కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యాన

10. 2017 నవంబరు 28న జరిగే 'ప్రపంచ భాగస్వామ్య సదస్సు'కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్

11. మసూమా ఎబ్టేకర్, మౌలావర్ధి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్

12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్

13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం 'ఈ-శక్తి' అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రిస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్

14. 'BIMSTEC' కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ

15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) న్యేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్

17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్

18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' సందర్భంగా 'గజయాత్ర' ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. 'ఏనుగుల దినోత్సవం' ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన 'క్యూరియాసిటీ' రోవర్ ఏ దేశానికి చెందింది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా

20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి

21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా

22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో 'ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్'ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా

23. 'భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)

24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో 'జనగణమన'కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్

25. 2017 ఆగస్టులో భారత కోస్టుగార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐఎన్ఎస్ మిత్ర బి) ఐఎన్ఎస్ మౌర్య
సి) ఐఎన్ఎస్ శౌర్య డి) ఐఎన్ఎస్ సుచిత్ర

26. 2017కి గాను 'ద హ్యూగో అవార్డు' పొందిన నవల 'ద ఒబిలిస్క్ గేట్' రచయిత?
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్

27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్

28. కుష్టు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన 'రూత్‌ఫౌ'ని ఏ దేశంలో మరో 'మదర్ థెరిసా'గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్

29. కజకిస్థాన్ రాజధాని అస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్

30. 'దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన'లో భాగంగా కేంద్రం ప్రారంభించిన 'ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం

31. ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్

32. SATH(సస్టైనబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అసోం సి) హర్యాన డి) ఉత్తరప్రదేశ్

33. SATH కార్యక్రమంలో భాగంగా 'నీతి ఆయోగ్' విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్

34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం 'సంకల్ప్ సె సిద్ధి' అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం

35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్‌షా

36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)

37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను 'ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు'కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్

38. 17 దేశాలు పాల్గొన్న 'హార్ట్ ఆఫ్ ఆసియా' 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)

39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989

40. భారత్‌లో తొలిసారి 'విపత్తు నిర్వహణ సంస్థ'ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యాన)

41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)

42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ మై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్

43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన 'టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం'లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్

44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

1) సి	7) బి	13) డి	21) బి	29) డి	37) డి
2) బి	8) డి	14) డి	22) ఎ	30) సి	38) డి
3) ఎ	9) సి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
4) డి	10) డి	16) బి	24) సి	32) సి	40) ఎ
5) ఎ	11) ఎ	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
6) బి	12) బి	18) డి	26) బి	34) బి	42) సి
		19) డి	27) బి	35) సి	43) డి
		20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applica tions) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64

2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5

3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27

4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం

5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం

6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ

7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్

8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్

9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు

10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ

11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు

12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950

13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ

14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్

15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక

16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు

18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983

19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68

20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002

21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ

22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు

23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి

24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి

25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్

27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో

28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్

29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి

30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున

31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్

32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం

33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు

34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప

35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు

36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ

37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప

38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్

39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్

40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో **ఎస్ 3 & ఎస్ 5** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియొమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజీఎన్‌టీయు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజీఎన్ టీయు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐ ఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!
వెంగళప్ప : అవును
టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.
వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.
టీచర్ : మరి!
వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంల ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి





10,000

ఆమ్లెట్ ఫెస్టివల్

ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్



దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.

ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3. నయనం
జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR
కొంటె ప్రశ్న : ద్ర ఉంటుంది.

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ASIAN Laxmikala Cinepride - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN Multiplex Kukatpally - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN Cinemas Attapur అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN Radhika కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN Shiva Ganga దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN Cine Square Uppal - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00,
12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR Inorbit Mall 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR RK Complex ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR Central Mall 10.10,1.20,4.20,7.50,11.00

PVR Froum Mall 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

Cinemas Ameerpet 10.00,1.00,4.10,7.15,10.25

Cinemas Shameerpet ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis Kukatpally 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - Malkajgiri 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis Attapur 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI Secunderabad ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

Miraj Cinemas 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK Multiplex L.B.Nagar 10.45,1.45,4.45,10.30

ASIAN Cinemas - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

SUPERHIT.. నేడే చూడండి



PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00

PVR INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20

INOX M.P. Mall Kachiguda - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN GPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.30,4.20,7.20,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC CINEMAS కరీంనగర్ - 11.15,7.40,10.25

S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి:

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్

జగదాంబ - ఘట్‌కేసర్

విమల్ - బాలానగర్

కృష్ణ సినిమా - నాగారం

శ్రీదేవి - చిలకలగూడ

శ్రీప్రేమ - తుక్కుగూడ

లక్ష్మీ కళామందిర్ - అల్వాల్

సెలక్ట్ - మచ్చబొల్లారం

కృష్ణ సినిమా - అలియాబాద్

జ్యోతి - ఐడిఎ బొల్లారం

ముకుంద్ - మేడ్చల్

PAID PREVIEWS TODAY IN ENGLISH AT

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.00,12.15,5.30,11.00	సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 11.00,3.00,10.30
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 12.05,2.10,5.40,7.30,10.00	సినీపోలీస్ మంత్రమాల్ - అత్తాపూర్ 12.00,3.00,8.20,10.30
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,2.15,7.40,10.40	ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.40,4.30,11.00
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 4.30, 11.10	ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,5.15,10.30
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.05,2.15,4.45,10.20	బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 11.00,10.40PM
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.00,5.20,11.00	మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.30,8.00,10.30



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్

ఏషియన్ షెహెన్‌షా - చింతల్ | శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | సుందర్ మ్యాక్స్ - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ	ఏషియన్ రాధికా ఎ/సి - కాప్రా
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి	బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్	ఏషియన్ శివగంగా - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్	మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్	ఏషియన్ జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి	ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి	సినీటౌన్ ఎ/సి - మియాపూర్	ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి	టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్	ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
సినీపోలీస్ మంత్రమాల్ - అత్తాపూర్	ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట	

హిందీ వెర్షన్: సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ | శ్రీరామా - బహదూర్‌పుర

A WARNER BROS. PICTURES RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



పద్మావతి సినీకాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ


PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్	MULTIPLEX BVK విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
Cinépolis KUKATPALLY మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA ఇంద్ర సినీమాస్ - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	



దేవి

ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

జెమిని ఎ/సి - వరంగల్
కిన్నెరసాని - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
దేవి - నిజామాబాద్
మయూరి - మంచిర్యాల



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 6.15,9.15 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45	Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM	ASIAN - అత్తాపూర్ 10.50,4.40,10.25
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25	TIVOLI టివోలి ఎ/సి -11.00,4.50,7.50	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 1.45,7.40
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15	Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40	ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35	మీరజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10	MULTIPLEX BVK బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45
PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20	ASIAN - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40	Cinetown ఎ/సి - మియాపూర్ 2.45,9.30
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30	ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15	ASIAN ఎ/సి - హన్మకొండ - 1.45,4.30
Cinemas SHAMEERPET బిగ్‌సినిమాస్ - శామీర్‌పేట్ 10.30PM	INOX జివికె - బంజారహిల్స్ 2.00,7.30	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30
Cinépolis KUKATPALLY మంజీరామాల్ - కూకట్‌పల్లి1.00,8.00	INOX ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00	ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15
Cinépolis సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30	

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.15,6.15	జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి 70 ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ

సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్

పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
యాదాద్రి భువనగిరి
గురువారం 17 ఆగస్టు 2017

యాదాద్రి-రాయిగిరి రహదారికి


హరితశోభ

- మూడేళ్ల వయసున్న పొడవైన మొక్కలు
- పచ్చదనంతోపాటు ఆహ్లాదం

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : ప్రసిద్ద పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రధాన మార్గం హరిత శోభను సంతరించుకుంది. హైదరాబాద్- వరంగల్ జాతీయ రహదారిపై గల రాయిగిరి వద్ద గల స్వామి ఆర్చి నుంచి యాదగిరిగుట్ట పట్టణం వరకు హరితహారం కార్యక్రమంలో దాదాపు పది, పదిహేను అడుగుల పొడవైన మొక్కలు నాటడంతో కొత్తశోభ సంతరించుకుంది. రాయిగిరి నుంచి యాదాద్రి పట్టణం వరకు దాదాపు 5కిలో మీటర్ల దూరంగల నాలుగు లేన్ల రహదారి మధ్యన డివైడర్‌తో పాటు ఇరువైపుల ప్రతి అయిదు అడుగులకు ఒక మొక్కను నాటారు. మూడు నుంచి నాలుగు ఏళ్లపాటు నర్సరీల్లోని సంరక్షించిన పొడవైన రాయల్‌పంచ్, మెటాలినిక్ అనే మొక్కలను నాటడంతో రహదారి పచ్చదనం సంతరించుకోని కొత్త అందాలతో అలరించనుంది.



యాదాద్రి పట్టణంలో రహదారి మధ్యన హరితహారం మొక్కలు



రాయిగిరి ఆర్చి వద్ద...

రాయిగిరి-యాదాద్రి నాలుగులేన్ల రహదారికి ఇరువైపుల నాటిన పొడవైన మొక్కలు



సీజీఎం సదాశివరెడ్డిని సత్కరిస్తున్న ఎస్ఈ వెంకన్న, తదితరులు

ఎస్ఈ కార్యాలయం ఏర్పాటుతో

మెరుగైన విద్యుత్ సేవలు

- త్వరలో పూర్తి స్థాయి విధుల ప్రారంభం
- టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీజీఎం సదాశివరెడ్డి

భువనగిరి టౌన్ : సూపరిండెంట్ అఫ్ ఇంజనీర్ (ఎస్ఈ) కార్యాలయం ఏర్పాటుతో జిల్లాలో మెరుగైన విద్యుత్ సేవలు అందుతాయని టీఎస్ఎస్‌పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ (రూరల్) సదాశివరెడ్డి అన్నారు. భువనగిరి సంతోష్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఈ కార్యాలయాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ఎస్ఈ కార్యాలయ పూర్తి స్థాయి విధులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన సిబ్బందిని, వ్యవస్థను సమకూర్చనున్నట్లు తెలిపారు. త్వరలో శాశ్వత భవనాన్ని నిర్మిస్తామని పేర్కొన్నారు. వినియోగదారులతో స్నేహపూర్వకంగా మెలగాలని, నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చిత్తశుద్ధితో కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా సీజీఎంను ఘనంగా సత్కరించారు. ఎస్ఈ పి.వెంకన్న, డీఏవో రమణారెడ్డి, భువనగిరి డీఈ యాదగిరి, చౌటుప్పల్ డీఈ మురళీధర్, అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

22న గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లపై

ప్రజాభిప్రాయ సేకరణ

భువనగిరి రూరల్ : యాదాద్రి భువనగిరి జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు కింద నిర్మాణం చేపట్టనున్న గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లకు అవసరమైన భూసేకరణపై ఈ నెల 22న బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నారు. భువనగిరి మండలం రాయిగిరిలోని సోమ రాధాకృష్ణ ఫంక్షన్‌హాల్‌లో ఈ రెండు ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న నిర్వాసుతులతో కలెక్టర్ అనితా రామచంద్రన్‌తో పాటు రెవెన్యూ యంత్రాంగం, భూసేకరణ అధికారులు, ప్రాజెక్టు ఇంజనీర్లు బస్వాపూర్, గంధమల్ల ముంపు ప్రభావిత నిర్వాసితులతో సమావేశం కానున్నారు. ఈ మేరకు అధికారులు సంబంధిత గ్రామ పంచాయతీల్లో నోటిఫికేషన్ జారీ చేశారు. బుధవారం ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాట్లను కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో కలెక్టర్ అనితా రామచంద్రన్ సమీక్షించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ రవినాయక్, కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈ హైదర్‌ఖాన్, ఏసీపీ మోహన్‌రెడ్డి, తహసీల్దార్ కె.వెంకటరెడ్డి, రూరల్ ఎస్ఐ రాజశేఖర్, ప్రాజెక్టు ఇంజనీర్లు పాల్గొన్నారు.

నేడు చౌటుప్పల్‌కు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిరణ్ రిజ్జు బుధవారం చౌటుప్పల్‌కు రానున్నారు. ఉదయం 10.30 గంటలకు ఆయన చౌటుప్పల్ అటవీశాఖ అతిథి గృహం చేరుకుంటారు. అక్కడి నుంచి ఆయన లక్కారం గేట్ వద్ద గల ఎంఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు.

లక్ష్మీనృసింహుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు

యాదాద్రి టౌన్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి బుధవారం నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. వేకువజామున సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపి బాలాలయ కవచమూర్తులను ఆరాధించారు. మండపంలో ఉత్సవ మూర్తులను అభిషేకించి అర్చించారు. అనంతరం విశ్వక్సేన పూజలతో సుదర్శన హోమపూజలు చేసి నిత్య కల్యాణోత్సవ పర్వాలను చేపట్టారు. ఆగమశాస్త్ర పద్ధతిలో కొనసాగిన కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు అర్చకులు స్వామి ఆశీస్సులు అందజేశారు. అలయంలో అష్టోత్తరం, వ్రత మండపంలో సత్యదేవుడి వ్రతాలు సంప్రదాయ రీతిలో కొనసాగాయి. కొండపైన శివాలయంలో రామలింగేశ్వరుడిని ఆరాధిస్తూ నిత్య పూజలు శైవసంప్రదాయ రీతిలో నిర్వహించారు.



స్వామివారి నిత్యకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



అష్టోత్తర పూజల్లో పాల్గొన్న భక్తులు

హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ భాస్కర్‌రావు పూజలు

యాదాద్రీశుడిని బుధవారం రిటైర్డ్ హైకోర్టు జస్టిస్, ఛైర్మన్, పీడీ కేసుల అడ్వయిజర్ భాస్కర్‌రావు కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించిన అర్చకులు పూజల అనంతరం స్వామి ఆశీస్సులు అందజేశారు. ఆయన వెంట పర్యవేక్షకులు జి.రఘు, ఎస్.మల్లేశం, రాజన్‌బాబు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



హైకోర్టు రిటైర్డ్ జడ్జి భాస్కర్‌రావును ఆశీర్వదిస్తున్న అర్చకులు

నిత్య ఆదాయం రూ.9.18 లక్షలు

స్వామికి బుధవారం భక్తుల నుంచి రూ.9,18,197 ఆదాయం సమకూరింది. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.82,086, ప్రత్యేక దర్శనాల ద్వారా 1,79,950, వ్రత పూజల ద్వారా 94,500, కల్యాణకట్ట ద్వారా 26,000, గదుల విచారణ శాఖ ద్వారా 79,730, ప్రసాదాల విక్రయం ద్వారా 2,85,940, శాశ్వత పూజల ద్వారా రూ.20,232 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

అమ్మ చెంతకు.. ఆరోగ్య లక్ష్మి



- ఎక్సలెన్స్ అవార్డుతో రెట్టింపు ఉత్సాహం
- నేటినుంచి విజయోత్సవ.. చైతన్య ర్యాలీలు
- మోడల్ సెంటర్లుగా 20 అంగన్‌వాడీ కేంద్రాలు

(నల్లగొండ)

అంగన్‌వాడీకేంద్రాల్లో మూడునుంచి ఆరేళ్ల పిల్లలతోపాటు గర్భిణులు, బాలింతలకు ఒక్క సంపూర్ణ భోజనం కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని సాధించింది. అంతేగాకుండా ఎక్సలెన్స్ అవార్డును దక్కించుకోవడంతో మహిళా శిశు సంక్షేమ, వికలాంగుల, వయోవృద్ధుల శాఖలో ఉత్సాహం రెట్టింపైంది. కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ ప్రోత్సాహం, సహకారం అధికంగా ఉండటమే గాకుండా ప్రత్యేకంగా రూ.24లక్షల నిధులు కూడా కేటాయించడంతో సంబంధిత శాఖాధికారులు ఎంతో ఉత్సాహంతో పని చేశారు. ఇందులో ఐసీడీఎస్‌లోని ప్రతి ఉద్యోగి పాత్ర ఉందనేది స్పష్టమవుతోంది. క్షేత్ర స్థాయినుంచి ఉన్నతాధికారులకు కష్టపడి పని చేయడంతో ఆరోగ్య లక్ష్మి పథకానికి అవార్డు దక్కిందని చెప్పవచ్చు. 2015 సంవత్సరం నుంచి ఒక్క సంపూర్ణ భోజనాన్ని ఈపథకం కింద అమలు చేస్తూ వస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు రోజుకు 200 మి.లీ పాలు నెల రోజులపాటు వేడిచేసి అందజేస్తున్నారు. అదేవిధంగా రోజుకు ఒక గుడ్డు చొప్పున మొత్తం 30 గుడ్లను, ప్రతి మహిళకు 150 గ్రాముల బియ్యం, 30 గ్రాముల కందిపప్పు, 16 గ్రాముల నూనె, 50 గ్రాముల కూరగాయలు, ఆకు కూరలతో పౌష్టికాహారాన్ని అంగన్‌వాడీ కేంద్రం వద్దనే వండి పెడుతూ వస్తున్నారు. అదేవిధంగా 7నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు రోజుకో గుడ్డును నెలలో 16 గుడ్లను అందజేస్తారు. దీంతోపాటు బాలామృతం (విటమిన్స్ కూడిన పిండి) అందజేస్తున్నారు. ఇక మూడు సంవత్సరాలనుంచి 6 సంవత్సరాల పిల్లలకు రోజు ఒకటి చొప్పున నెలకు 30 గుడ్లను, 75 గ్రాముల బియ్యాన్ని, 15 గ్రాముల కందిపప్పును, 5 గ్రాముల నూనె, 25 గ్రాముల కూరగాయలతో కూడిన సంపూర్ణ భోజనాన్ని వడ్డిస్తున్నారు.

మోడల్ సెంటర్లుగా 20 అంగన్‌వాడీ కేంద్రాలు

రాష్ట్రం, దేశంలో తొలిసారిగా గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే భోజనంచేసే విధంగా 20 మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిక చేశారు. ఈ అంగన్‌వాడీ కేంద్రాల్లో డైనింగ్ టేబుల్ విధానాన్ని అమలు చేసి ఒకేసారి ఆరుగురు కూర్చొని భోజనం చేసేలా ఏర్పాట్లుచేశారు. మొత్తానికి ఈ పథకం జిల్లాలోని 2088 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలవుతూ వస్తోంది. ఈపథకం కింద గర్భిణులు, బాలింతలు 18,959మంది ఏడు నెలల నుంచి మూడేళ్లలోపు పిల్లలు 67,933మంది, మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు పిల్లలు 27,647 మందికి లబ్ధి చేకూరుతోంది. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా కలెక్టర్‌తో పాటు ఐసీడీఎస్ శాఖలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులతోపాటు అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపడంతో ఆరోగ్య లక్ష్మి బలోపేతమైందని చెప్పవచ్చు. ఇక మోడల్ అంగన్‌వాడీ కేంద్రాల్లో డైనింగ్ టేబుళ్లను సమకూర్చారు. ఇకపై భోజనం ఇంటికి తీసుకెళ్లి తినకుండా అక్కడే కూర్చొని తినేవిధంగా ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలన్నింటినీ పరిశీలించిన ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మి పథకం అమలులో అన్ని పథకాల కంటే ముందు ఉండటంపై సంబంధిత శాఖ అధికారులతోపాటు కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

విజయోత్సవ ర్యాలీలకు సిద్ధం

ఆరోగ్యలక్ష్మికి ఎక్సలెన్స్ అవార్డు-2017కు సంబంధించి జిల్లా అధికార యంత్రాంగానికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో ఐసీడీఎస్ అధికారులు ఉత్సాహంతో ఉన్నారు. కలెక్టర్ సహకారం, ప్రోత్సాహం వల్ల, శాఖ ఉద్యోగుల సమిష్టి కృషివల్ల ఈ అవార్డును సాధించుకోగలిగామన్న ఆనందంతో ఉన్న అధికార యంత్రాంగం గురువారంనుంచి జిల్లాలో చైతన్య, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించింది. మొదట మండలస్థాయిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి ఆ తర్వాత గ్రామగ్రామాన విజయోత్సవ ర్యాలీలు నిర్వహించి ఆరోగ్య లక్ష్మి పథకం లక్ష్యాలను గర్భిణులు, బాలింతలకు, పిల్లలకు తెలియజేయనున్నారు. అంగన్‌వాడీకేంద్రాలకు హాజరుశాతాన్ని పెంచడంకోసం కార్యాచరణను రూపొందిస్తున్నారు. అవార్డు రావడంతో ఆ ప్రోత్సాహాన్ని ఆసరాగా చేసుకొని మరింత బలోపేతంగా ఆరోగ్య లక్ష్మిని తీర్చిదిద్దడంకోసం యంత్రాంగం సిద్ధమవుతోంది. అందులో భాగంగానే విజయోత్సవ ర్యాలీలను చేపట్టాలని తలపెట్టారు. దీనివల్ల ప్రతి గర్భిణీ, బాలింతలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం దరి చేరనుందనేది అధికారుల ఆలోచన.

మరింత ఉత్సాహంతో పనిచేస్తాం



కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ సహకారంతో ఆరోగ్య లక్ష్మి పథకాన్ని జిల్లావ్యాప్తంగా ఎంతో ముందుకు తీసుకుపోయాం. ప్రత్యేకంగా రూ.24లక్షల నిధులను కేటాయించి పథకం అమలుకు సహకరించారు. ఈ అవార్డు దక్కడం మా శాఖకు ఎంతో గర్వకారణం. క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి ఉద్యోగులు, అధికారుల పాత్ర ఎంతగానో ఉంది.

పుష్పలత, ఐసీడీఎస్ పీడీ

తహసీల్దార్లకే దీపం బాధ్యత

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

కట్టెల పొయ్యిపై వంటచేసే మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం దీపం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆహార భద్రత కార్డులు కలిగిన కుటుంబాల్లోని మహిళల పేరున ఈ పథకం కింద రాయితీ వంట గ్యాస్ కనెక్షన్‌ను మంజూరు చేస్తోంది. ఇప్పటి వరకూ ఈ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక బాధ్యత ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లకు ఉండేది. మంజూరులో జాప్యాన్ని నివారించేందుకు ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను జారీచేసింది. ఇకనుంచి లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను ఆయా మండలాల తహసీల్దార్లకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. దీంతో దీపం పథకం కింద నిరుపేద కుటుంబాల మహిళలు ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కట్టెలను ఉపయోగించి వంట చేయడంతో వచ్చే పొగనుంచి మహిళలు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదముంది. దీని నుంచి మహిళలకు ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం దీపం పథకం కింద సబ్సిడీ కనెక్షన్లు మంజూరు చేస్తోంది. సబ్సిడీ కనెక్షన్ కావాల్సిన పేద కుటుంబాలు ఇప్పటివరకూ గ్రామీణ ప్రాంతాల వారు ఆయా మండలాల ఎంపీడీవోలకు, పట్టణ ప్రాంతాల వారు మునిసిపల్ కమిషనర్లకు దరఖాస్తు చేసేవారు. వచ్చిన దరఖాస్తులపై సంబంధిత పంచాయతీ కార్యదర్శులు విచారించేవారు. అర్హుల జాబితాను ఎంపీడీవోలు, కమిషనర్లు జిల్లా పౌర సరఫరాల శాఖకు పంపేవారు. అక్కడనుంచి కలెక్టర్‌కు చేరి జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదం పొందాల్సి ఉండేది. అప్పుడే లబ్ధిదారులకు కనెక్షన్లు మంజూరు చేసేవారు. ఇదంతా సమయ భావం కావడం, రాజకీయ జోక్యం, మంజూరులో తీవ్ర జాప్యం వంటి సమస్యలు ఎదురయ్యేవి. తహసీల్దార్ కార్యాలయంలో ఆహార భద్రత కార్డులు, ఆధార్ వివరాలు అందుబాటులో ఉండటంతో ఎంపికలో జాప్యం లేకుండా ఉంటుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం తహసీల్దార్లకే ఎంపిక బాధ్యత అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. వీటికి ఇన్‌చార్జి మంత్రి ఆమోదం తెలపాల్సిన అవసరం లేదు.



ఇక తహసీల్దార్ కార్యాలయంలోనే దరఖాస్తులు

దీపం పథకంకింద సబ్సిడీ గ్యాస్ కనెక్షన్ కోరేవారు. ఇకనుంచి ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లోనే దరఖాస్తులు చేసుకోవాలి. వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్లు ఈపీడీఎస్ ఇంటర్నెట్‌లో లబ్ధిదారుల వివరాలు పరిశీలిస్తారు. వారి ఆధార్ సంఖ్య, కుటుంబంలోని గ్యాస్ కనెక్షన్ ఉందా? లేదా? ఉంటే ఎవరి పేరున ఉంది? ఉంటే అది దీపం పథకం కింద తీసుకున్నారా? ప్రైవేటు కనెక్షనేనా అనే వివరాలు పరిశీలిస్తారు. ఇంటర్నెట్ సమాచారమే గాకుండా క్షేత్రస్థాయిలో కూడా తమ సిబ్బందిని పంపించి విచారిస్తారు. దరఖాస్తుదారుడు అర్హుడని నిర్ధయించుకున్న తదుపరి తహసీల్దార్ ఎంపిక చేస్తారు. గ్రామసభలో వివరాలు చదివి వినిపించి తీర్మానం చేసి జాబితాను తయారుచేయాలి. అనంతరం అర్హుల జాబితాను పౌర సరఫరాల శాఖకు పంపిస్తారు. అక్కడినుంచి కలెక్టర్‌కు చేరుతుంది. కలెక్టర్ ఆమోదంతో మంజూరీ పూర్తవుతుంది.

దరఖాస్తు చేసుకోండిలా..

దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్ కోరేవారు ఆయా మండలాల్లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుతోపాటు ఆధార్, ఆహార భద్రత కార్డు, బ్యాంకు ఖాతాలకు సంబంధించి జిరాక్స్ పత్రాలు, రెండు పాస్ ఫొటోలు జతచేయాలి. అర్హులను తహసీల్దార్లు ఎంపికచేసి మంజూరు కోసం ఉన్నతాధికారులకు పంపిస్తారు.

లబ్ధిదారులు చెల్లించేవి

దీపం కనెక్షన్ మంజూరైన లబ్ధిదారులు ఆయా గ్యాస్ ఏజెన్సీల్లో సురక్ష పైపునకు రూ.170, పాసు పుస్తకానికి రూ.50 చెల్లించాలి. కనెక్షన్ పొందే రోజు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర చెల్లించాలి. రాయితీ డబ్బులు లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో జమవుతాయి.



ప్రభుత్వ విప్ గొంగిడి సునీత కుమార్తె అంజలి వివాహం హైదరాబాద్‌లో బుధవారం జరిగింది. కార్యక్రమానికి సీఎం కేసీఆర్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పనిచేయాలి

- నల్లగొండ కలెక్టర్ గౌరవ్ ఉప్పల్


నల్లగొండ: ఆరోగ్యలక్ష్మి పథకాన్ని పటిష్టంగా అమలు చేసినందుకు అవార్డురావటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఉద్యోగులు, అధికారులు ఆ పథకంతోపాటు ఇతర పథకాలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. బుధవారం ఐసీడీఎస్ పీడీ పుష్పలతతోపాటు పలువురు ఉద్యోగులు కలెక్టర్ బంగ్లాలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా అవార్డ్ వచ్చినందుకు ప్రతి ఒక్క ఉద్యోగిని ఆయన అభినందించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి చేరవేయాల్సిన బాధ్యత అందరిలో ఉందన్నారు.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :**4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి:** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.


● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :
నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.40 (అడుగులు) (115.9428 టీఎంసీలు)


నీటి విడుదల
ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 450 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 641 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 641 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 779.10 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 637.30 అడుగులు
ఇన్‌ఫ్లో : 170 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.45 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 10000 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20.2 అడుగులుగా నమోదైంది.